# సిరాజుద్దీన్ క్రైస్తవుని నాలుగు ప్రశ్నలకు సమాధానం

**Sirajuddin Isai Ke Char Sawalon Ka Jawab**

:రచన:

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ

మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్

అలైహిస్సలాతు వస్సలామ్

# సిరాజుద్దీన్ క్రైస్తవుని నాలుగు ప్రశ్నలకు సమాధానం

★

రచన

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ

మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్

సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

| | | |
|---|---|---|
| పుస్తకము పేరు | : | **సిరాజుద్దీన్ క్రైస్తవుని నాలుగు ప్రశ్నలకు సమాధానం** |
| రచన | : | హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం |
| అనువాదము | : | హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ |
| ముద్రణ | : | 2025 |
| ప్రతులు | : | 300 |
| ముద్రణాలయం | : | ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్ |
| ప్రచురణ | : | నజారత్ నశ్రో ఇషాఅత్ ఖాదియాన్ 143516, జిల్లా: గుర్దాస్‌పూర్, పంజాబ్, ఇండియా. |

| | |
|---|---|
| Name of Book | : **Sirajuddin kraistavuni Nalugu Prashnalaku Samadhaanam** **(Sirajuddin Isai Ke Char Swalon ka Jawab)** |
| Author | : Hazrat Mirza Ghulam Ahmad Qadiani Alaihissalam |
| First Edition | : 2025 |
| Copies | : 300 |
| Telugu Translation | : Hafiz Syed Rasool Niyaz |
| Printed at | : Fazl-e-Umar Printing Press Qadian |
| Published by | : Nazarat Nashr-o-Isha'at Qadian, 143516 Dist: Gurdaspur Punjab, INDIA |


**ఇతర వివరాలకు సంప్రదించగలరు**

**www.alislam.org**

**www.ahmadiyyamuslimjamaat.in**

# విషయ సూచిక


| క్ర.సం. | శీర్షికలు | పుట |
|---|---|---|
| 1 | తొలి పలుకులు | IV |
| 2 | రచయిత ఫోటో | VII |
| 3 | రచయిత పరిచయం | VIII |
| 4 | పుస్తక పరిచయం | X |
| 5 | ప్రథమ ఉర్దు టైటిల్ | XV |
| 6 | ప్రథమ ఉర్దు టైటిల్ అనువాదము | XVI |
| 7 | **ఒకటవ ప్రశ్న:** “క్రైస్తవుల విశ్వాసాల ప్రకారం ఈ ప్రపంచంలో మానవజాతి ప్రేమ కొరకు రావడం మరియు మానవ జాతి కొరకే తమను తాము త్యాగం చేయడం మసీహ్ లక్ష్యంగా ఉండెను. ఇస్లాం వ్యవస్థాపకుల లక్ష్యం ఈ రెండు రకాలలో బహిర్గతం కావచ్చునా లేదా? ప్రేమ, త్యాగం బదులు మరో ఉత్తమ పదాలలో ఈ లక్ష్యంను బహిర్గతం చేయగలరా? | 1 |
| 8 | **రెండవ ప్రశ్న:** దైవ ఏకత్వం వైపు మానవులు తిరిగి రావడమే ఇస్లాం ఉద్దేశమైనచో ఇస్లాం ఆరంభంలో యూదులతో ఎందుకు యుద్ధం చేయబడెను? వారి మత గ్రంథాలు దైవ ఏకత్వం తప్ప మరేమి బోధించేది కాదు. ఇలాగే ప్రస్తుతం యూదులు లేదా దైవ ఏకత్వంను విశ్వసించేవారికి మోక్షం పొందుటకు ఇస్లాం స్వీకరించుట అనివార్యమని ఎందుకు భావించవలెను? | 25 |
| 9 | **మూడవ ప్రశ్న:** మానవుడు దేవుణ్ణి ప్రేమించుట, దేవుడు మానవుణ్ణి ప్రేమించుట గురించి ప్రత్యేకంగా ముహబ్బత్ లేదా హుబ్బ్ (ప్రేమ) క్రియ ఉపయోగించిన పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు ఏవి? | 46 |
| 10 | **నాలుగవ ప్రశ్న:** యేసు క్రీస్తు తన గురించి ఇట్లు వ్యాఖ్యానించెను. “శ్రమించి భారము మోస్తున్న ఓ సమస్త ప్రజలారా! నా వద్దకు రండి! నేను మీకు విశ్రాంతి నిత్తును.” ఇట్లనిరి. “నేను వెలుగును.” ఇట్లనిరి. “నేను మార్గమును, నేను సత్యంను, జీవంను.” ఇస్లాం వ్యవస్థాపకులు ఇటువంటి వాక్యాలను లేదా వీటిని పోల్చిన వాక్యాలను ఎక్కడైనా తమ గురించి ప్రస్తావించారా? | 53 |

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

# తొలి పలుకులు

1897వ సం॥లో ఈ పుస్తకం "సిరాజుద్దీన్ క్రైస్తవుని నాలుగు ప్రశ్నలకు సమాధానం" రచించబడెను. ఈ సంవత్సరంలోనే క్రైస్తవ ప్రచారం ఉన్నత శిఖరానికి చేరెను. అమెరికాకు చెందిన డా॥ జాన్ హెన్రీ బేరూజ్ 1896–1897వ సం॥లలో భారత దేశంలో పర్యటించి భారత దేశంలో క్రైస్తవ మత అభివృద్ధిని ప్రస్తావిస్తు విభిన్న ప్రాంతాలలో ప్రసంగించారు. ఆయా ప్రసంగాలను 1897వ సం॥లోనే క్రిస్టియన్ లిటరేచర్ సొసైటి ఫర్ ఇండియన్ మద్రాస్ ఒక పుస్తక రూపంలో ప్రచురించెను. కావున ఇదే సం॥ ఈ పుస్తకం ముద్రించడం క్రైస్తవ ప్రచారానికి అడ్డుకట్ట వేసినట్లు అయ్యెను. క్రైస్తవుల విమర్శలకు సమాధానం ఇచ్చుటకు ఈ పుస్తక పఠనం చాలా ఉపయోగపడుతుంది.

కావున హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదంతో ఈ అద్భుత రచనను తెలుగులో అనువదించి ముద్రిస్తున్నాం. గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ గారు ఇంచార్జి తెలుగు డెస్క్ ఖాదియాన్ దీనిని తెలుగులో అనువదించగా ఉమ్మడి వరంగల్ జిల్లా అమీర్, రివ్యూ కమిటి అధ్యక్షులు గౌ॥ ముహమ్మద్ లతీఫ్ షరీఫ్, తెలుగు వార పత్రిక బదర్ ఉప సంపాదకులు గౌ॥ ముహమ్మద్ అక్బర్ గారలు పరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేశారు. ఈ పుస్తక ప్రచురణలో సహకరించిన వారందరికి అల్లాహ్ తఆలా చక్కటి ప్రతిఫలము నొసంగు గాక! ఈ పుస్తకము సత్యాన్వేషులందరికి ఆధ్యాత్మికంగా ప్రయోజనము కలిగించుగాక!

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*
*నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్*


# హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం (రచయిత పరిచయం)

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం 1835 ఫిబ్రవరి 13వ తేదీన భారత దేశము, పంజాబ్ రాష్ట్రము, జిల్లా గుర్దాస్‌పూర్‌లోని ఒక చిన్న పట్టణము ఖాదియాన్‌లో జన్మించారు. బాల్యము నుండే వారు దైవారాధన, దుఆలు (ప్రార్థనలు), పవిత్ర ఖుర్ఆన్‌తో పాటు ఇతర గ్రంథముల పఠనములో నిమగ్నమై వుండేవారు. అప్పుడు నలు వైపుల నుండి ఇస్లాంపై దాడులు జరుగుతున్నందున ఇస్లాం దయనీయ స్థితిని చూసి తీవ్ర కలతకు గురయ్యే వారు. ఇస్లాం రక్షణతో పాటు దాని బోధనలను స్వచ్ఛమైన రీతిలో ప్రపంచములో వ్యాపింపజేయుటకు వారు (అ) సుమారు 90 కంటే అధిక పుస్తకములను రచించారు. వేల సంఖ్యలో ఉత్తరములు వ్రాశారు. అనేక ధార్మిక సంభాషణలు, చర్చలు జరిపారు. మానవులకు సృష్టికర్తకు మధ్య సంబంధమేర్పరచు అర్హత గల ధర్మము ఇస్లాం మాత్రమే అని, ఇస్లాంను అనుసరించి మానవుడు ప్రవర్తనల పరంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరవచ్చునని వారు (అ) తెలిపారు.

చిన్నతనము నుండే వారు (అ) సత్య, దివ్య స్వప్నములతో పాటు దైవ సంభాషణలతో సత్కరించబడిరి. 1889 మార్చి 23వ తేదీన అల్లాహ్ తఆలా అభీష్టం మేరకు బైఅత్ ప్రతిజ్ఞ పరంపరను ప్రారంభించి ఒక

పవిత్ర సంస్థకు పునాది వేశారు. దైవ సంభాషణలలో క్రమంగా ప్రగతి సంభవించెను. కావున ప్రపంచమంతటా వివిధ నామములతో గుర్తింపు పొందిన ప్రపంచ సంస్కర్త వాగ్దత్త తానేనని అల్లాహ్ తఆలా ఆదేశముతో వారు (అ) ప్రకటించుకొనిరి. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము అవతరించవలసిన మసీహ్, మహ్దీ తానేనని కూడ వారు ప్రకటించారు. ఇప్పుడు అహ్మదియ్య సంస్థ ప్రపంచ పటంలోని 216 కంటే అధిక దేశాలలో స్థిరంగా ఏర్పడినది.

1908 మే 26వ తేదీన వారు అలైహిస్సలాం పరమపదించిన తర్వాత పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం వ్యవస్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారం వారి అలైహిస్సలాం అవతరణ లక్ష్యమును పూర్తి చేయుటకు అహ్మదియ్య సంస్థలో ఖిలాఫత్ (ఉత్తరాధికాధిత్వ) వ్యవస్థ ప్రారంభమయ్యెను. ప్రస్తుతం మసీహ్ ఐదవ ఖలీఫాగా, అహ్మదియ్య జమాఅత్ (సంస్థ) వర్తమాన ఇమామ్ (అంతర్జాతీయ అధినేత)గా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ గారు అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ లండన్ కేంద్రంగా విధులు నిర్వహిస్తున్నారు.



హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ
మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్
అలైహిస్సలాం

## (పుస్తక పరిచయం)

# సిరాజుద్దీన్ క్రైస్తవుని నాలుగు ప్రశ్నలకు సమాధానం

(హజ్రత్ మౌలానా జలాలుద్దీన్ షంస్)

గౌ॥ సిరాజుద్దీన్ ప్రొఫెసర్ ఎఫ్.సీ. కళాశాల లాహోర్ జన్మతః ముస్లిం వ్యక్తే. అనంతరం క్రైస్తవ ప్రచారకులతో కలిసి ఉండడం, వారి విమర్శలతో ప్రభావితులై క్రైస్తవుడిగా మారారు. కాని 1897వ సం॥లో వారు ఖాదియాన్ చేరుకొని కొన్ని రోజులు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాతు వస్సలాం సత్సంగంలో ఉన్నారు. అప్పుడు క్రైస్తవ మతం మరియు ఇస్లాం గురించి వివిధ సమస్యల మీద వారి (అ)తో సంభాషించి ఇస్లాం ప్రాముఖ్యతను అంగీకరించారు. తద్వారా నమాజులు కూడ చదవ సాగిరి. కాని తిరిగి లాహోర్‌కు చేరుకున్నప్పుడు మరల క్రైస్తవ బోధకుల వలలో చిక్కుకొని మరల క్రైస్తవ మతం స్వీకరించారు. సమాధానం ఇవ్వాలనే ఉద్ధేశంతో అక్కడి నుండి హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కు నాలుగు ప్రశ్నలను పంపారు. అహ్మదియ్య సంస్థ వ్యవస్థాపకులు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఆయా ప్రశ్నలకు సమాధానం వ్రాసి "సిరాజుద్దీన్ క్రైస్తవుని నాలుగు ప్రశ్నలకు సమాధానం" అని నామకరణం చేసి ప్రజా ప్రయోజనం దృష్ట్యా 1897 జూన్ 22వ తేదీన ఒక పుస్తకం రూపంలో ముద్రించారు.

# سراج الدین

## عیسائی

## کے چار سوالون کا

# جواب

۲۲ جون سنہ ۱۸۹۷

مطبع ضیاء الاسلام قادیان مین باہتمام حکیم فضل دین صاحب کے چھپا

قیمت ۲ر

تعداد ۷۰۰

(ఉర్దు ప్రథమ టైటిల్ అనువాదము)

# సిరాజుద్దీన్ క్రైస్తవుని నాలుగు ప్రశ్నలకు సమాధానం

దివి: 1897 జూన్ 22

జియాఉల్ ఇస్లాం ఖాదియాన్ ముద్రణాలయంలో
హకీమ్ ఫజ్ల్ దీన్ గారి పర్యవేక్షణలో ముద్రించబడెను

ధర: 2=00 రూ॥ ప్రతులు: 700

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ
نَحۡمَدُهٗ وَنُصَلِّیۡ

ఒక క్రైస్తవుడనబడే సిరాజుద్దీన్ గారు సమాధానాలు ఇవ్వాలని నాలుగు ప్రశ్నలను లాహెూర్ నుండి నాకు పంపారు. నేను వాటికి సమాధానాలను వ్రాసి ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వాటిని ముద్రించాలని నేను సముచితంగా భావిస్తున్నాను. కావున ఆయా ప్రశ్నలు మరియు వాటి సమాధానాలను క్రింద వ్రాస్తున్నాము.

**ఒకటవ ప్రశ్న (1)**: "క్రైస్తవుల విశ్వాసాల ప్రకారం ఈ ప్రపంచంలో మానవజాతి ప్రేమ కొరకు రావడం మరియు మానవ జాతి కొరకే తమను తాము త్యాగం చేయడం మసీహ్ లక్ష్యంగా ఉండెను. ఇస్లాం వ్యవస్థాపకుల లక్ష్యం ఈ రెండు రకాలలో బహిర్గతం కావచ్చునా! లేదా? ప్రేమ, త్యాగం బదులు మరో ఉత్తమ పదాలలో ఈ లక్ష్యంను బహిర్గతం చేయగలరా?

**సమాధానం:** ఈ ప్రశ్నను ప్రశ్నించు వ్యక్తి అసలు ఉద్దేశం ఇట్లు తెలుస్తుంది. ఏ విధంగానైతే క్రైస్తవుల దృష్టిలో యేసు క్రీస్తు పాపిష్టులను ప్రేమించి వారి పాపాల శాపంను తనపై వేసుకొనిన తర్వాత ఆయా పాపాల వల్లనే హత్య చేయబడిరో అదే విధంగా ఈ శాపంతో కూడిన త్యాగపు ఉదాహరణ అనగా పాపిష్టుల మోక్షం కొరకు పవిత్ర ఖుర్ఆన్ కూడ ప్రవేశపెట్టుతుందా లేదా? దీనిని ప్రవేశ పెట్టనిచో మానవుల మోక్షంకై దీని కంటే ఉత్తమమైన ఏదేని పద్ధతిని పవిత్ర ఖుర్ఆన్ ప్రవేశపెట్టిందా? కావున దీనికి సమాధానంగా గౌ॥ సిరాజుద్దీన్ గారికి తెలుపునదేమనగా పవిత్ర ఖుర్ఆన్ ఎలాంటి శాపంతో కూడిన త్యాగంను ప్రవేశపెట్టదు. కోట్లాది ప్రజల శాపాలను మూటగట్టి ఒకరి మెడకు చుట్టడం అటుంచితే ఒకరి పాపంను మరొకరిపై వేయుటను లేదా ఒకరి శాపంను మరొకరిపై వేయుటను ఏమాత్రం ఒప్పు కోదు. పవిత్ర ఖుర్ఆన్ ఇట్లు స్పష్టం చేసెను.

لَا تَزِرُ وَازِرَةٌ وِّزْرَ اُخْرٰى

*(బనీ ఇస్రాయీల్:17/16)* అనగా బరువు మోయు ప్రాణము వేరొకని బరువు మోయదని (జ్ఞప్తి యందుంచుకొనుము). మోక్షపు సమస్యను పవిత్ర ఖుర్ఆన్ మార్గదర్శకాల ప్రకారం వివరించక ముందు క్రైస్తవుల ఈ సూత్రపు తప్పిదంను ప్రజలకు స్పష్టం చేయదలచితిని. ఈ సమస్య గురించి పవిత్ర ఖుర్ఆన్ మరియు ఇంజీల్ బోధనను పోల్చి చూడదలచిన వ్యక్తి సులభంగా పోల్చ వచ్చును.

క్రైస్తవుల ఈ సూత్రం అనగా దేవుడు ప్రపంచాన్ని ప్రేమించి ప్రపంచానికి మోక్షం ప్రసాదించుటకు అవిధేయుల, అవిశ్వాసుల పాపాలను తన ప్రియ కుమారుడైన యేసుపై పడవేసే ఏర్పాటు చేసెను. పాపం నుండి ప్రపంచానికి ముక్తి కలిగించుటకు అతణ్ణి శాపగ్రస్తునిగా మార్చెను. శాప కర్రపై అతణ్ణి వ్రేలాడదీసెను. ఈ సూత్రం అన్ని రకాలుగా ఘోరమైనది, సిగ్గు పడాల్సినది. న్యాయ తరాజులో దీనిని పరీక్షించినచో మల్లయ్య పాపాన్ని పుల్లయ్యపై వేయుటనేది పూర్తిగా క్రూరమైనది. ఒక నేరస్తుణ్ణి విడిచిపెట్టి అతని నేరపు శిక్షను మరో నిర్దోషిపై వేయుటను మానవ అంతరాత్మ ఎప్పటికి అంగీకరించదు. ఆధ్యాత్మిక తత్వం రీత్యా పాపపు వాస్తవికతను ఆలోచించినచో ఈ పరిశోధనతో ఈ విశ్వాసం పూర్తిగా ఘోరమైనదిగా నిలుస్తుంది. ఎందుకనగా పాపం ఎటువంటి విషం అనగా దేవుని విధేయత, దేవుని ఉత్సాహభరిత ప్రేమ, దైవ ప్రేమతో కూడిన దైవస్మరణను కోల్పోయినప్పుడు ఇది ఏర్పడుతుంది. ఒక వృక్షం భూమి నుండి ఊడిపోయి, జీవధారమైన నీటిని సేవించలేని పరిస్థితి ఏర్పడినప్పుడు అది రోజు రోజుకు ఎండి పోతుంది, దాని పచ్చదనమంతా నాశన మగుతుంది. దేవుని ప్రేమను కోల్పోయిన వ్యక్తి పరిస్థితి కూడ ఇలాగే మారుతుంది. కనుక పొడితనం వలన పాపం అతణ్ణి జయిస్తుంది. ఈ పొడికి దైవ చట్టంలో మూడు రకాల చికిత్స గలదు. (1) ఒకటి ప్రేమ

(2) రెండవది ఇస్తిఘ్ఫార్ అనగా దాచిపెట్టుట మరియు కప్పివేయు కోరిక. ఎందుకనగా మట్టిలో వృక్షపు వేర్లు గట్టిగా ఉన్నంత వరకు అది పచ్చదనంను ఆశిస్తుంది. (3) మూడవ చికిత్స పశ్చాత్తాపం. అనగా జీవితపు నీటిని తీసుకొనుటకు వినయంతో దేవుని వైపు తిరుగుట, అతని సమీపానికి తనను చేర్చుట, పాపపు ముసుగు నుండి సత్కర్మలతో తనను బయటికి తీసుకొనుట. పశ్చాత్తాపం కేవలం నోటితో కాకుండా పశ్చాత్తాప ఔన్నత్యం సత్కర్మలతో బహిర్గతమగును. పుణ్యములన్నియు పశ్చాత్తాప పరిపూర్ణత కొరకే ఉపయోగ పడును. ఎందుకనగా మనం దేవునికి దగ్గరవుటయే వీటన్నిటి ఉద్దేశ్యం. అందుకే దేవుడు మానవునికి ప్రాణం ప్రసాదించి దాని పేరు రూహ్ (ఆత్మ) అని పెట్టెను. సారాంశమేమనగా దైవాంగీకారం, అతని ప్రేమ, విధేయతలోనే దాని నిజమైన ఆనందం, విశ్రాంతి గలదు. దాని పేరు నఫ్స్ (మనసు) అని పెట్టెను. (1★) ఎందుకనగా అది దేవునితో ఏకీభవించును. దేవుని పట్ల అభిమానం పెంచుకొనుటను తోటలోని భూమిలో గట్టిగా నాటుకున్న వృక్షంతో పోల్చవచ్చును. ఇదే మానవ స్వర్గం. ఎలాగైతే వృక్షం భూమిలోని నీటిని పీల్చుకొని తమ లోపలికి లాక్కొని దాని ద్వారా తమలోని విషపూరిత వాయువులను బయటికి పంపిస్తుందో ఇలాగే మానవ హృదయ పరిస్థితి ఉంటుంది. అది దేవుని ప్రేమపూర్వక నీటిని పీల్చుకొని విషపూరిత వస్తువులను బయటికి పంపుటకు శక్తిని పొందుతుంది. ఎంతో సులభంగా ఆయా వస్తువులను నశింప చేయగలుగుతుంది. దేవునిలో లీనమై పవిత్ర పోషణ పొందుతుంది. అనంతరం బాగా వ్యాపిస్తు, సశ్యశామలమై కనువిందు చేస్తూ మంచి ఫలితాలనందిస్తుంది. కాని దేవునిలో లీనం కానిది పోషణకు అవసరమున్న నీటిని ప్వీల్చుకోలేదు. అందుకే క్రమేణ ఎండిపోతుంది. చివరికి ఆకులు కూడ రాలిపోయి, ఎండిపోయిన, అందవిహీనమైన

(1★) ఎందుకనగా నిఘంటువులో ఆత్మకు వస్తువనే అర్థమున్నది. సమాప్తం.

కొమ్మలు మాత్రమే మిగులుతాయి. వాస్తవమేమనగా సంబంధం లేనందున పాపపు కుష్ఠి ఏర్పడుతుంది. అందుకే ఈ కుష్ఠిని దూరం చేయుటకు చక్కటి చికిత్స గట్టి సంబంధమే. దీని గురించే ప్రకృతి చట్టం సాక్ష్యమిస్తుంది. ఇదే విషయంను సూచిస్తు అల్లాహ్ తఆలా ఇట్లు ఉపదేశించెను.

يَآ اَيَّتُهَا النَّفْسُ الْمُطْمَئِنَّةُ ارْجِعِيْٓ اِلٰى رَبِّكِ رَاضِيَةً مَّرْضِيَّةً
فَادْخُلِيْ فِيْ عِبٰدِيْ وَادْخُلِيْ جَنَّتِيْ

*(అల్ ఫజ్ర్: 89/28:31)* అనగా ఓ శాంతి పొందిన ఆత్మ! తమ ప్రభువు వైపు తిరిగి రమ్ము. (నీవు అతనిని) ప్రేమింతువు. అతని ప్రేమకు పాత్రుడవు కూడ. (నీ ప్రభువు నీతో ఇట్లనును) రమ్ము నా (ప్రత్యేక) దాసులలో చేరి పొమ్ము. (రమ్ము) నా స్వర్గములో చేరిపొమ్ము.

సారాంశమేమనగా పాపము నుండి దూరమగుటకు దైవ ప్రేమాభిమానామే ఏకైక చికిత్స. ప్రేమాభిమాన చెలిమ నుండి వెలువడే సత్కర్మలన్నియు పాపపు అగ్నిపై నీళ్ళు చల్లుతాయి. ఎందుకనగా మానవుడు దేవుని కొరకు పుణ్య కార్యములు చేసి తన ప్రేమను నిరూపించుకుంటాడు. ప్రతి విషయంతో పాటు తన ప్రాణం కంటే దేవునికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే విధంగా అతణ్ణి విశ్వసించవలెను. ప్రేమపు మొదటి దశ ఇదే. భూమిలో నాటబడిన వృక్షంతో దీనిని పోల్చవచ్చును. రెండవ దశ ఇస్తిఘ్ఫార్ (క్షమాపణ యాచించుట) అనగా మానవ ఉనికి దేవుని నుండి విడిపోయి బయట పడకూడదు. గట్టిగా ప్రయత్నించి తన వేర్లను భూమిలో స్థాపించు కున్న వృక్షంతో ఈ స్థితిని పోల్చవచ్చును. వృక్షం తన వేర్లను నీటి సమీపానికి చేర్చుకొని బాలుని వలె నీటిని పీల్చుకున్న స్థితిని మూడవ దశతో పోల్చ వచ్చును. ఉద్ధేశమేమనగా దేవునితో దూరమైనప్పుడే పాపం పుడుతుంది. ఇదే పాపపు తత్వం. అందుకే దానిని దూరం చేయుటకు దేవునితో సంబంధం ఏర్పడుట తథ్యం. ఒకరి ఆత్మహత్యను పాపం కొరకు చికిత్సగా నిర్ణయించువారు ఎంతో అమాయకులు.

ఇతరునికి తల నొప్పి రాగా అతనిపై దయ తలచి తన తలపై రాయితో కొట్టుకునే వ్యక్తి లేదా ఇతర వ్యక్తిని రక్షించుటకు తాను ఆత్మ హత్య చేసుకొనుటపై హస్యం కలిగే విషయమిది. నా దృష్టిలో ఇటువంటి ఆత్మహత్యను సానుభూతిగా పరిగణించే బుద్ధిమంతుడు ఈ ప్రపంచంలో ఎవడు లేడు. నిస్సందేహంగా మానవ సానుభూతి చాలా మంచి విషయమే. ఇతరులను రక్షించుటకు ఇబ్బందులను ఎదుర్కొనుట పెద్ద వీరుల పనే. కాని యేసు క్రీస్తు గురించి చెప్పబడే విధంగా ఆయా ఇబ్బందులను ఎదుర్కొనుటకు ఇదే మార్గం మిలిగిందా. యేసు క్రీస్తు తనను తాను ఆత్మ హత్య నుండి రక్షించుకొని ఇతరులకు విశ్రాంతి కలిగించుటకు బుద్ధిమంతుల వలె ఇబ్బందులను ఎదుర్కొన్నచో బాగుండెడిది. తద్వారా అతని ఉనికి వల్ల ప్రపంచానికి మేలు జరిగేది. ఉదాహరణకు ఒక నిరుపేద వ్యక్తికి ఒక గృహం అవసరముంది. కాని నిర్మించే వ్యక్తిని నియమించే స్థోమత లేదు. ఇటువంటి పరిస్థితిలో ఒక తాపీ మేస్త్రి అతనిపై దయ తలచి అతని ఇంటి నిర్మాణంలో నిమగ్నమై కూలీ డబ్బులు తీసుకోకుండానే కొన్ని రోజులు కష్టపడి అతని ఇంటిని నిర్మించినచో నిశ్చయంగా ఆ తాపీ మేస్త్రి ప్రశంసకర్హుడే. నిస్సందేహంగా అతడు ఒక బీదవానిపై ఉపకారం చేసి అతని ఇంటిని నిర్మించెను. ఇందుకు విరుద్ధంగా అతడు ఆ వ్యక్తిపై దయ తలచి తన తలపై రాయి కొట్టుకున్నచో ఆ బీదవానికి కలుగు లాభమేమిటి. విచారమేమనగా సత్కార్యము చేయు, కరుణించు వివేక పద్ధతులను అవలంభించే వ్యక్తులు ప్రపంచంలో కొంత మందే ఉన్నారు. నేను చనిపోవడంతో ప్రజలకు మోక్షం కలుగుననే భావంతో యేసు క్రీస్తు ఆత్మ హత్య చేసుకున్న విషయం నిజమైనచో యేసు క్రీస్తు అత్యంత దయార్హుడు. వాస్తవానికి ఈ సంఘటన ప్రస్తావించే అర్హత కలిగి లేదు, ఇది రహస్యంగా పెట్టవలసిన సంఘటన.

ఒకవేల మనం క్రైస్తవుల ఈ సూత్రంను యేసు క్రీస్తు కొరకు

నిర్ణయించినచో శాప భావం రీత్యా పరిశీలించగా ఎంతో విచారంతో ఇట్లు చెప్పవలసి వస్తుంది. ఈ సూత్రంను నిర్ణయించి క్రైస్తవులు యేసు క్రీస్తును తీవ్రంగా అవమానించారు. ఇలా ప్రపంచంలో బహుశ మరో జాతి తమ ప్రవక్తను అవమానించలేదు. ఎందుకనగా మూడు రోజులకైనా సరే యేసు క్రీస్తు శాపగ్రస్తుడగుట క్రైస్తవుల విశ్వాసంలోని అంశం. యేసు క్రీస్తును శాపగ్రస్తునిగా నిర్ధారించని యెడల క్రైస్తవ విశ్వాసం ప్రకారం పరిహారం, త్యాగం మొదలగు విషయాలన్నియు బూటకమగును. యదార్థమేమనగా ఈ మొత్తం విశ్వాసానికి మూలం శాపమే నిలుస్తుంది.

ఈ విషయాలు అనగా మానవ ప్రేమ కొరకు యేసు క్రీస్తు ప్రపంచానికి పంపబడెను. మానవజాతి కొరకు అతడు తమను తాము త్యాగం చేసెను. ప్రపంచంలో గల పాపముల కొరకు మొదట యేసు శాపగ్రస్తుడైనాడు, శాప కర్రపై వేలాడెననే విశ్వాసం కలిగి ఉన్నప్పుడు మాత్రమే ఈ చర్యలన్ని క్రైస్తవుల దృష్టిలో ప్రయోజనం కలిగించును. అందుకే యేసు క్రీస్తు త్యాగం శాపంతో కూడిన త్యాగమని ఇంతకు ముందే మేము సంజ్ఞ చేశాము. పాపం వలన శాపం ఏర్పడినది, శాపంతో శిలువ సంభవించినది. ఇప్పుడు పరిశీలించవలసిన విషయమేమనగా శాప భావంను ఒక సత్యమూర్తికి అంటగట్టవచ్చునా. కావున స్పష్టంగా గుర్తుంచుకోండి. యేసు క్రీస్తు కొరకు శాపంను నిర్ధారించి క్రైస్తవులు పెద్ద పొరపాటుకు పాల్పడ్డారు. అది మూడు రోజులకు కావచ్చును లేదా అంతకంటే తక్కువ కావచ్చును. ఎందుకనగా శాపం అనే భావం శాపగ్రస్తుని హృదయంనకు సంబంధించిన విషయం. దేవునితో దూరమై, అతనికి శత్రువుగా మారిన వ్యక్తి గురించే శాపగ్రస్తుడని అనవచ్చును. అందుకే షైతాన్ పేరు శాపగ్రస్తుడని పడెను. సమీప స్థానం నుండి దూరం పంప బడుటనే శాపం అంటారనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసు. ఎవరి హృదయం దైవ ప్రేమ, విధేయత నుండి దూరమై, నిజంగానే దేవుని

శత్రువుగా మారునో అతని గురించి ఈ పదం వాడబడుతుంది. శాపంనకు ఇదే అర్థమని నిఘంటువుల రచయితలందరు ఏకీభవించారు. నిజంగానే యేసు క్రీస్తుపైన శాపం పడినచో నిస్సందేహంగా అతడు దైవాగ్రహానికి తప్పక గురైనట్లు కాదా అని మేము ప్రశ్నిస్తున్నాము. అతని హృదయం నుండి జ్ఞానం, విధేయత, అభిమానం దూరమైనది. అతడు దేవునికి శత్రువు, దేవుడు అతనికి శత్రువైనాడు. అతనితో దేవుడు విసగు చెందగా, దేవుడు అతనితో విసుగు చెందెను. శాపం అనే భావం వలన శాపంలో నున్న రోజులలో నిశ్చయంగా అవిశ్వాసుడు, దేవునితో దూరమై, దేవుని శత్రువై, షైతాన్ భాగం తమలో కలిగి ఉండుట అనివార్యమగును. కావున యేసు క్రీస్తు గురించి ఇటువంటి విశ్వాసం కలిగి ఉండుట అతణ్ణి షైతాన్ సోదరునిగా చేయడమే అగును. నవూజుబిల్లాహ్. (మేము అల్లాహ్‌తో శరణం అశిస్తున్నాం). నా దృష్టిలో ఒక దుష్ట, అపవిత్ర స్వభావికుడు తప్ప దైవభీతి గల ఏ వ్యక్తి ఒక సత్యమూర్తుడైన ప్రవక్తను ఇంతగా అస్సలు అవమానించ లేదు.

నిజంగానే యేసు క్రీస్తు హృదయం శాపంనకు గురైన విషయం బూటకమని స్పష్టమైనందున ఇటువంటి శాపంతో కూడిన త్యాగం బూటకమని , అమాయకుల స్వంత ప్రణాళిక అని నమ్మవలసి వస్తుంది.

యేసు క్రీస్తును షైతాన్‌గా మారి, దేవునితో దూరమై, దేవునితో విసుగు చెందడంతోనే మోక్షం లభించినట్లయితే ఇటువంటి మోక్షంపై శాపం పడునుగాక!!! క్రైస్తవులు తమకు నరకంను స్వీకరించి దేవుని సమీపునికి షైతాన్ బిరుదు ఇవ్వకుంటే దీని కంటే బాగుండెడిది. విచారమేమనగా వీరెంతటి పనికి మాలిన, అపవిత్ర మాటలను నమ్ముకున్నారనగా ఒక వైపు దేవుని కుమారుడు మరో వైపు దేవుని నుండి దూరం. కాని దేవునితో కలిసి ఉన్నట్లు భావిస్తారు. రెండవ వైపు షైతాన్ బిరుదు అతనికి అంట గట్టినారు. ఎందుకనగా శాపం షైతాన్‌కు ప్రత్యేకం,

షైతాన్ పేరు 'లయీన్' అనగా శాపగ్రస్తుడు, షైతాన్ నుండి వెలువడి, షైతాన్‌తో కలిసి ఉన్న, స్వయంగా షైతాన్ శాపగ్రస్తుడు. క్రైస్తవుల విశ్వాసం మేరకు యుసులో రెండు రకాల త్రిమూర్తుత్వం ఉండెను. ఒకటి రహ్మానీ, మరొకటి షైతానీ. నవూజుబిల్లాహ్. (మేము అల్లాహ్‌తో శరణం అశిస్తున్నాం). యుసు షైతాన్‌లో లీనమై షైతాన్‌తో తమను తాము కలుపుకొనెను. శాపం ద్వారా షైతాన్ ప్రాముఖ్యతలను తమలో కల్పించుకున్నారు. అనగా ఇతడు దేవుని అవిధేయునిగా నిలిచెను. దేవునితో దూరమైనాడు. దేవునికి శత్రువైనాడు. మసీహ్‌కు అంటగట్టిన ఈ లక్ష్యం వాస్తవానికి ఏదేని ఆధ్యాత్మికత, పవిత్రత కలిగి ఉందా గౌ॥ సిరాజుద్దీన్ ఇప్పుడు న్యాయంగా చెప్పవలెను. తమ మోక్షం కొరకు ఒక సత్యమూర్తిని దేవుని శత్రువు, దేవుని అవిధేయుడు, షైతాన్ అని నిర్ధారించుటకంటే దుర్మార్గమైన మరో విశ్వాసముందా? దయామయుడు, పరమకారుణ్య మూర్తికి శాపంతో కూడిన ఈ త్యాగ అవసరమేమి వచ్చింది?

శాపంతో కూడిన ఈ త్యాగ బోధన యూదులకు కూడ ఇవ్వ బడిందా లేదా అనే కోణంలో ఈ సూత్రంను చూసినచో దీని అసత్యం మరింత స్పష్టమగుతుంది. ఎందుకనగా మానవుల మోక్షం కొరకు దేవుని చేతిలో ఇదొక్క మార్గమే మిగిలిందా. అనగా అతని కుమారుడు దుష్టుల శాపముల బాధ్యతను ఎత్తుకొనెను. శాప త్యాగిగా మారి శిలువపై వ్రేలాడదీ యబడెను. అలాంటప్పుడు యూదుల కొరకు బైబిల్ మరియు యూదుల చేతులలో ఉన్న ఇతర పుస్తకాలలో ఈ శాప త్యాగ ప్రస్తావన తప్పక ఉండ వలెను. ఎందుకనగా మానవుల మోక్షం కొరకు దేవుడు నిర్ణయించిన శాశ్వత, పురాతన చట్టం ఎల్లప్పుడు మార్పునకు గురగుటను అనగా పాత నిబంధన కాలంలో ఒక విధంగా క్రొత్త నిబంధన కాలంలో మరొక విధంగా, ఖుర్ఆన్ కాలంలో ఇంకో విధంగా ఉండుటను, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోని ప్రజలకు మరో విధంగా ఉండుటను ఏ వివేకి

నమ్మలేదు. మనం పరిశోధన, పరిశీలన దృష్టితో చూసినప్పుడు తెలుస్తున్న దేమనగా బైబిల్‌తో పాటు యూదుల ఇతర పుస్తకాలలో ఈ శాపంతో కూడిన త్యాగ ప్రస్తావన బోధన లేదు. కొద్ది రోజుల క్రితం యూదుల గొప్ప గొప్ప విద్యావంతులకు ఉత్తరాలు వ్రాసి దైవ ప్రమాణ సాక్ష్యంగా ఇట్లు ప్రశ్నించాము. మానవుల మోక్షం కొరకు పాత నిబంధనతో పాటు ఇతర పుస్తకాలలో మీకు ఇవ్వబడిన బోధన ఏమిటి? దేవుని కుమారుని పరిహారం, అతని త్యాగంను విశ్వసించమని బోధన ఇవ్వబడిందా? లేదా మరో బోధన ఇవ్వబడిందా? అప్పుడు వారిట్లు సమాధానమిచ్చారు. మోక్షం గురించి పాత నిబంధన బోధన పవిత్ర ఖుర్ఆన్ ప్రకారమే ఉన్నది. అనగా దేవుణ్ణి సత్యంగా వేడుకొనుట, పాపములకు క్షమాపణ యాచించుట, మనసు తుచ్ఛ కోరికల నుండి దూరమై దైవ ప్రీతి కొరకు సత్కర్మలను ఆచరించుటయే మోక్షంనకు మార్గాలు. పాత నిబంధనలో ఇదే విషయం పదే పదే బోధించబడెను, ఎల్లప్పుడు దేవుని పవిత్ర సందేశహరులు దీనినే ఆచరింపచేస్తూ వచ్చారు. దీనిని విడిచి పెట్టినప్పుడు దైవ శిక్షలు కూడ అవతరిస్తు వచ్చాయి. ఆయా గొప్ప విద్యావంతులు వివరాలతో కూడిన తమ ఉత్తరాలు మాత్రమే నాకు వ్రాయక ఈ అంశం గురించి వ్రాయబడిన తమ పరిశోధకులైన విద్యావంతుల అరుదైన, సాటిలేని పుస్తకాలను కూడ నాకు పంపారు. అవి ఇప్పటికి నా వద్ద భద్రంగా ఉన్నాయి. ఉత్తరాలు కూడ ఉన్నాయి. చూడదలచిన వ్యక్తికి నేను చూపించగలను. ఒక పెద్ద పుస్తకంలో ఆయా సాక్ష్యాలన్నిటిని పొందుపర్చాలని నేను భావిస్తున్నాను.

వైభవోపేతుడైన అల్లాహ్ యేసు క్రీస్తును తన కుమారునిగా నిర్ణయించి ఇతరుల శాపంను అతనిపై వేసి ఈ శాపంతో కూడిన త్యాగంను ప్రజల మోక్షం కొరకు మార్గంగా విధించినచో, యూదులకు ఇదే బోధన లభించినచో నేటి వరకు యూదులు ఎందుకు ఈ బోధనను రహస్యంగా

పెట్టారో ఒక వివేకవంతుడు నీతి, నిజాయితితో గ్రహించి చెప్పవలెను. యూదులు చాలా గట్టిగా అతనికి శత్రువుగా ఉండిరి. యూదుల బోధనను గుర్తు చేయించుటకు ఒకరి తర్వాత మరొక ప్రవక్త అవతరించినందున ఈ విమర్శ మరింత బలపడుతుంది. హజ్రత్ మూసా (అ) కొన్ని లక్షల ప్రజల సమక్షంలో పాత నిబంధన బోధనను ప్రస్తావించిరి. అలాంటప్పుడు వరుసగా వచ్చిన ప్రవక్తల బోధనను యూద ప్రజలు విస్మరించుట ఎలా సాధ్యమైనది. దైవాదేశాలను, ఉపదేశాలను తమ తలుపులు, ద్వారాలు, తమ తమ చొక్కాలకు వ్రాసుకోవాలని, పిల్లలకు నేర్పించాలని, తాము స్వయంగా జ్ఞాపకం చేయాలని వారు ఆదేశించబడిరి. తమ మోక్షంనకు మూలమైన పాత నిబంధనల ఈ ప్రియమైన బోధనను గుర్తు చేయుటకు ఇంతటి ఏర్పాట్లు చేయబడినను యూదుల తెగలు ఎలా విస్మరించాయి. మోక్షంనకు పవిత్ర ఖుర్ఆన్‌లో తెలుపబడిన మార్గాలే బైబిల్‌లో తెలుపబడి నవని యూదులు నేడు కాదు చాలా కాలం నుండి చెప్తూ వస్తున్నారు. పవిత్ర ఖుర్ఆన్ సమయంలో కూడ వారు ఇలాగే సాక్ష్యమిచ్చారు, ఇప్పుడు కూడ ఇదే సాక్ష్యమిస్తున్నారు. ఇదే అంశంను సూచించు వారి ఉత్తరాలు మరియు పుస్తకాలు నాకు అందినాయి. యూదులకు ఈ శాపంతో కూడిన త్యాగం గురించి బోధన ఇవ్వబడినచో వారు ఈ బోధనను ఎందుకు దాచి పెట్టారో కారణం తెలియడం లేదు. యేసు క్రీస్తును దేవుని కుమారునిగా నమ్మక, అతని శిలువను నిజమైన కుమారుని శిలువగా భావించకుండా ఉండే అవకాశముండెను. ఏ నిజమైన కుమారుని త్యాగంతో ప్రపంచానికి మోక్షం లభించునో ఆ కుమారుడు ఇతడు కాదు. అతడు భవిష్యత్తులో అవతరించును. కాని యూదుల తెగలన్నియు తమ గ్రంథాలలో ఉన్న ఈ బోధనను నిరాకరించుట సాధ్యం కాదు. దేవుని పవిత్ర ప్రవక్తలు దానిని పదే పదే జ్ఞాపకం చేయిస్తు వచ్చిరి. యూదులు ఇప్పటికి బ్రతికే ఉన్నారు. వారి జ్ఞానులు, విద్యావంతులు కూడ ఉన్నారు,

వారి పుస్తకాలు కూడ ఉన్నాయి. ఎవరికైనా అనుమానం ఉన్నచో వారితో స్వయంగా అడిగి తెలుసుకోవచ్చును. నిజంగానే సత్యాన్వేషణలో ఉన్న ఒక బుద్ధిమంతుడు యూదులతో కూడ ఇందుకు సాక్ష్యం తీసుకోవాలని భావించడు. వందలాది సంవత్సరాల నుండి బైబిల్ బోధనను జ్ఞాపకం చేస్తూ వస్తున్న యూదులు ఇందుకు సాక్ష్యులు కాదా? ఒక బలహీన వ్యక్తిని దేవునిగా నమ్ముట గురించి గత బోధనాలలో ఎలాంటి సాక్ష్యం లేదు, ఆయా బోధనాల వారసుల సాక్ష్యం లేదు, గత బోధన సాక్ష్యం లేదా తెలివి తేటల సాక్ష్యం ఏమియును లేదు. ఆ వ్యక్తిని దేవునికి జోడిస్తారు, షైతాన్‌తో కూడ జోడిస్తారు. ఇటువంటి మలిన, అవివేక విషయాలను విశ్వసించుట పవిత్ర స్వభావికుల పనేనా?!!

బైబిల్ వారసత్వం, ప్రాచీన బోధనను వ్యతిరేకించి, ఒకరి పాపం మరొకరిపై వేయబడి, ఒక సత్యమూర్తి హృదయంను శాప గ్రహీత, దేవునితో దూరం, షైతాన్ ఆలోచనాలు కలిగిన వ్యక్తిగా నిర్ణయించబడిన కోణంలో ఈ విశ్వాసంను పరిశీలించినచో తెలుస్తున్న విషయమేమనగా ఇన్ని దుష్టత్వములు గల శాపగ్రహీత త్యాగంను స్వీకరించిన వారికి లభించన ప్రయోజనమేమిటి? వారు పాపాల నుండి దూరమైనారా? లేదా వారి పాపాలు క్షమించబడినచో ఈ విశ్వాస దుష్టత్వం ఇంకా ఎక్కువ రుజువగుతుంది. వాస్తవానికి వారు పాపం నుండి దూరముండుట మరియు నిజమైన పవిత్రతను పొందుట సత్యదూరమైన విషయం. ఎందుకనగా క్రైస్తవుల విశ్వాసం ప్రకారం యేసు క్రీస్తు త్యాగంను హజ్రత్ దాఊద్ అలైహిస్సలాం కూడ విశ్వసించిరి. కాని వారి మాటల ప్రకారం విశ్వసించిన తర్వాత కూడ హజ్రత్ దాఊద్ (అ) ఒక నిర్దోషిని హత్య చేసి, అతని భార్యతో వ్యభిచారం చేసి, మానసిక కోరికలలో ఖిలాఫత్ (ప్రభుత్వ) నిధి, ధనంను ఖర్చు చేసెను. నఊజుబిల్లాహ్. వంద వరకు భార్యలను పెట్టుకొనెను. జీవితాంతం తమ పాపాలను కొనసాగిస్తూనే

ఉండిరి. ప్రతి రోజు చాలా అధిక అమర్యాదతో పాపానికి పాల్పడ్డారు. యేసు క్రీస్తు శాపగ్రహీత త్యాగం పాపం నుండి నిలువరించగలిగినచో వారి మాటల ప్రకారమే దాఊద్ (అ) ఇంతటి పాపాలలో లీనమయ్యేవాడు కాడు. ఇలాగే యుసు ముగ్గురు అమ్మమ్మలు కూడ వ్యభిచారానికి పాల్పడ్డారు. యేసు క్రీస్తు శాపగ్రహీత త్యాగంను విశ్వసించడంతో అంతర్గతంగా పవిత్ర మార్పు ఏర్పడుటకు ఏదైనా ప్రభావం కలిగించ గలిగినచో అతని అమ్మమ్మలు తప్పక ప్రయోజనం పొంది, ఇటువంటి నిస్సిగ్గు పాపాలకు పాల్పడేవారు కాదు. ఇలాగే యేసు క్రీస్తు అనుచరులు కూడ విశ్వసించిన తర్వాత నిర్లజ్జ పాపాలకు పాల్పడ్డారు. యహూదా ఇస్ర్కూతి 30 రూపాయలు తీసుకొని యేసు క్రీస్తును విక్రయించెను. పిత్రస్ ముందట నిలబడి మూడు వందల సార్లు యేసు క్రీస్తు మీద శాపం పంపెను. మిగతా వారందరు పారిపోయిరి. ప్రవక్తపై శాపం పంపుట తీవ్ర పాపమనే విషయం విధితమే. ఐరోపాలో ప్రస్తుతం మద్యపానం, వ్యభిచారం తుఫానులా ఎలా రాజ్యమేలుతున్నదో వ్రాయ వలసిన అవసరం లేదు. మేము ఇంతకు ముందే మా ఒక పుస్తకంలో కొందరు పెద్ద పెద్ద పాద్రీ గారల వ్యభిచారంను కొన్ని ఐరోపా వార్తా పత్రికల ఆధారంగా వ్రాశాము. ఈ శాపగ్రహీత త్యాగం పాపం నుండి నిలువరించలేదని ఈ సంఘటనలన్నిటితో చాలా స్పష్టమవుతుంది.

ఇప్పుడు రెండవ భాగమేమనగా పాపాలు ఆగకపోయినచో ఈ శాపగ్రహీత త్యాగం వలన ఎల్లప్పుడు పాపాలు క్షమించబడతాయా. ఒక రకంగా ఇదెలాంటి ఔషధమనగా ఒక వైపు ఒక దుష్టుడు అక్రమంగా హత్య చేసి లేదా దొంగతనానికి పాల్పడి లేదా అసత్య సాక్ష్యంతో ఒకరి ధనం లేదా ప్రాణం లేదా గౌరవానికి భంగం కలిగించి లేదా ఒకరి ధనమును దోచుకొని నాశనం చేసి మరల ఈ శాపగ్రహీత త్యాగంను విశ్వసించి దైవదాసుల హక్కులను దోపిడీ చేయవచ్చును. ఇలాగే ఎల్లప్పుడు

వ్యభిచార అపవిత్ర స్థితిలో ఉన్నను కేవలం శాప గ్రహీత త్యాగంను అంగీకరించి అల్లాహ్ తఆలా ప్రకోపంతో కూడిన శిక్ష నుండి తప్పించు కోవచ్చును. ఇలా సాధ్యం కానే కాదని స్పష్టమగుతుంది. నేరాలకు పాల్పడిన తర్వాత ఈ శాపగ్రహీత త్యాగంను ఆశ్రయించుట దుష్టుల పద్ధతి. ఈ సూత్రం సరికాదని పోలూస్ గుండె కూడ వేగంగా కొట్టుకోవడం మొదలైనట్లు తెలుస్తుంది. అందుకే అతడిట్లు చెప్పెను. "యేసు క్రీస్తు త్యాగం గత పాపం కొరకే పరిమితం. యేసు క్రీస్తు మరల శిలువపై వ్రేలాడదీయబడడు." కాని ఈ వ్యాక్యంతో అతడు పెద్ద కష్టాలలో కూరుకు పోయెను. ఎందుకనగా యేసు క్రీస్తు త్యాగం గత పాపం వరకే పరిమితమైనచో ఉదాహరణకు దాఊద్ ప్రవక్త శాశ్వతంగా నరకంకు అర్హుడయ్యేను. నూజుబిల్లాహ్. ఎందుకనగా క్రైస్తవుల వ్యాక్యాల ప్రకారం అతడు ఓరియా భార్యతో వ్యభిచారం చేసిన తర్వాత ఆ స్త్రీని దేవుని అనుమతి లేకుండానే జీవితాంతం తమ ఇంట్లో పెట్టుకొనెను. ఆమే మర్యమ్ వంశ తల్లులలో యేసు క్రీస్తు పవిత్ర అమ్మమ్మ ఉండెను. ఇంతేకాక దాఊద్ వంద మంది భార్యలను ఉంచుకున్నాడు. క్రైస్తవుల అంగీకారం మేరకు అతడిలా చేయడం అధర్మం. ఇది అతడి మొదటి పాపం కాదు. అతడు పదే పదే పాపాలకు పాల్పడ్డాడు. ప్రతి రోజు క్రొత్తగా అతడు దానిని కొనసాగించేవాడు. శాపగ్రహీత త్యాగం పాపంను ఆపలేనప్పుడు సాధారణ క్రైస్తవులు కూడ పాపాలకు పాల్పడుతారు కావచ్చును. ఇప్పటికి పాపాలు అలాగే కొనసాగుతున్నాయి. పోలూస్ సూత్రం మేరకు రెండవ పాపం క్షమించరానిది. శాశ్వత నరకం అతని శిక్ష. ఇటువంటి పరిస్థితిలో ఒక్క క్రైస్తవుడు కూడ శాశ్వత నరకం నుండి మోక్షం పొందినట్లు రుజువు కాలేదు. ఉదాహరణకు గౌ॥ సిరాజుద్దీన్ ఎంతో దూరం ఆలోసించకుండా తన పరిస్థితులనే గమనించవచ్చును. వారు మొదట మర్యమ్ కుమారుణ్ణి దేవునిగా నమ్మి శాపగ్రహీత త్యాగపు బాప్టిజం పొందారు. అనంతరం

ఖాదియాన్‌కు వచ్చి క్రొత్తగా ఇస్లాం స్వీకరించారు. నేను బాప్టిజం తీసుకోవడంలో తొందరపడ్డానని అంగీకరించి, నమాజ్ చదువుతుండిరి. కఫ్ఫారహ్ (నష్ట పరిహార) వాస్తవికత నాకు పూర్తిగా అర్థమైనదని, అది బూటకమని నాకు తెలుసునని పదే పదే నా సమక్షంలో అంగీకరించారు. ఖాదియాన్ నుండి వెళ్లిపోయిన తర్వాత మరల పాద్రీల చేతిలో బందీలై, క్రైస్తవునిగా మారారు. ఇప్పుడు గౌ॥ సిరాజుద్దీన్ స్వయంగా ఇట్లు ఆలోచించవలెను. మొదట బాప్టిజం తీసుకొని మరల క్రైస్తవ మతంను విడిచి పెట్టిరి. ఇలా మాటలు, ఆచరణ పరంగా వారు విరుద్ధంగా వ్యవహరించారు. కావున క్రైస్తవ సూత్రం మేరకు వారితో సంభవించిన ఇదొక పెద్ద పాపమయ్యేను. పోలూస్ వ్యాక్యం ప్రకారం వారి ఈ పాపం క్షమించరానిది. ఎందుకనగా దీని కొరకు రెండవ సారి శిలువ అవసరం ఏర్పడును.

పోలూస్ పొరపాటుకు గురైనాడని లేదా అబద్ధమాడాడని, అసలు విషయమేమనగా శాప గ్రహీత త్యాగంను విశ్వసించిన తర్వాత పాపం పాపమే కాదని మీరు చెప్పవచ్చును. కావున దొంగతనం చేయండి, వ్యభిచారం చేయండి, అక్రమంగా హత్య చేయండి, అబద్ధమాడండి, న్యాసంలో అవినీతికి పాల్పడండి. ఏది ఏమి చేసినా ఎలాంటి శిక్ష పడదు. అటులైనచో ఇలాంటి ధర్మం అపవిత్రతను వ్యాపింపచేయు ధర్మమగును. వర్తమాన ప్రభుత్వం ఇటువంటి విశ్వాసాలను పాటించు వారితో జమానత్‌లు తీసుకోవలెను. శాప గ్రహీత త్యాగంను విశ్వసించు వ్యక్తి నిజమైన పవిత్రత పొందుతాడని, పాపం నుండి పునీతుడైతాడని మీరు మరల వాదించినచో ఇది ఏమాత్రం సరికాదని ఇంతకు ముందే దీనికి మేము సమాధానం చెప్పాము. ఇప్పుడే దాఊద్ సందేశహరుని పాపం, యేసు క్రీస్తు అమ్మమ్మల పాపం, అనుచరుల పాపం. పాద్రీ పెద్దల పాపం గురించి వ్రాశాము. ప్రస్తుత రోజులలో ఐరోపా నేరాలలో ప్రథమ స్థానంలో ఉన్న విషయం అనుభవజ్ఞులందరికి తెలిసిందే. ఎవరైనా ఒకరి పవిత్ర జీవితంను

ఉదాహరణగా చూపినను నిజంగానే అతని జీవితం పవిత్రంగా ఉంద నుటకు సాక్ష్యమేమున్నది. అనేకమంది దుష్టులు, పోకిరీలు, వ్యభిచారులు, పౌరుషం లేనివారు, తాగుబోతులు, నాస్తికులు బాహ్యంగా పవిత్ర జీవితం ను చూపించగలరు. అంతర్గతంగా లోపల దుర్వాసన కొడుతున్న శవం, దాని ఎముకలు తప్ప ఏమియును లేని సమాధుల వలె ఉంటారు.

ఒక జాతి ప్రజలందరు తమ స్వభావరీత్యా పుణ్యాత్ములు లేదా స్వభావరీత్యా దుర్మార్గులుగా ఉంటారని భావించుట కూడ పొరపాటే అగును. మనం చూస్తున్నదేమనగా తమలో కొందరు ప్రజలు స్వభావరీత్యా దుష్ప్రవర్తనలు కలిగినవారు, దుష్టులు, దుర్మార్గులు ఉన్నట్లే వారికి పోటీగా కొందరు ప్రజలు సత్ప్రవర్తన కలిగినవారు, సత్యమూర్తులు ఉన్నారని ప్రకటన చేయు హక్కు దైవ ప్రకృతి చట్టం ప్రతి జాతికి కల్పించెను. ఈ ప్రకృతి చట్టంనకు హిందువులు అతీతులు కాదు, పారసీకులు లేదా యూదులు లేదా సిక్కులు లేదా బౌద్ధ మతస్తులు అతీతులు కాదు. చివరికి చిన్న కులస్తులు కూడ ఈ చట్టంలో భాగస్వాములై ఉన్నారు. ఏ విధంగా క్రమేణ ప్రజలు నాగరికత, మర్యాదలో ముందడుగు వేస్తున్నారో అదే విధంగా వారి జాతి మర్యాద, విద్య, గౌరవం పెంచుకుంటున్నాయి. ప్రత్యేక జ్యోతితో తమ ఆదర్శంను చూపిస్తున్నాయి. ఒక వేల సర్వ జాతుల లోని కొందరు వ్యక్తులలో స్వభావరీత్యా పుణ్య బీజం లేనిచో ధర్మంను మార్చుకోవడంతో ఆ బీజం మారదు. ఎందుకనగా దేవుని స్వభావంలో మార్పు లేదు. నిజంగానే సత్యపు ఆకలితో, దప్పికతో ఉన్నచో ధర్మ ఉనికి కంటే ముందే ఈ దైవానుగ్రహం స్వభావాలలో ఉన్నదని నమ్మవలసి వస్తుంది. ఒకరి స్వభావంలో మృదుత్వం, ప్రేమ అధికముంటుంది, మరొకరి స్వభావంలో కఠినత్వం, ఆగ్రహం ఎక్కువుంటుంది. ధర్మం నేర్పుతున్నదేమనగా అది ప్రేమ, అనురాగం, విధేయత, సత్యం, విశ్వసనీయత ఉదాహరణకు ఒక విగ్రహారాధకుడు లేదా వస్తువులను

పూజించే బదులు మానవుని ప్రార్థన చేస్తాడు, దేవుని సమీపానికి చేరుతాడు, దైవ మార్గంలో విధేయత చూపిస్తాడు.

మానవ శక్తులపై ధర్మంనకు గల శక్తి ఏమటనే ప్రశ్నకు క్రొత్త నిబంధన ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ఎందుకనగా క్రొత్త నిబంధనలో వివేక పద్ధతులు లేనే లేవు. కాని పవిత్ర ఖుర్ఆన్ ఎంతో వివరంగా ఈ సమస్యకు ఇట్లు సమాధానమిస్తుంది. మానవుల స్వభావిక శక్తులను మార్చే పని, చిరుతను మేకగా మార్చుట ధర్మముల పని కాదు. స్వభావికంగా మానవుని లోపల ఉన్న శక్తులను తమ తమ సమయం, సందర్భంలో వినియోగించుటకు మార్గదర్శనం చేయుట మాత్రమే ధర్మపు అసలు ముఖ్య ఉద్దేశం. ఒకరి స్వభావిక శక్తిని మార్చు అధికారం ధర్మానికి లేదు. కాని దానిని సమయానుకూలంగా వినియోగించుటకు సూచించు అధికారం గలదు. కేవలం ఒక్క శక్తి ఉదాహరణకు కరుణ లేదా క్షమాగుణంపై మాత్రమే ఎక్కువ శ్రద్ధ కలిగించక శక్తులన్నిటిని వినియోగించుటకు ఆదేశించవలెను. ఎందుకనగా మానవుని శక్తులలో ఏదియును దుష్టమైనది కాదు. తక్కువ లేదా ఎక్కువ లేదా దురపయోగమే చెడ్డది. నిందించదగిన వ్యక్తి కేవలం తన స్వభావిక శక్తుల వలన నిందకర్హుడు కాదు. వాటి దురపయోగం వల్లనే నిందకర్హుడగుతాడు. సారాంశమేమనగా దేవుడు ప్రతి జాతికి సమానంగా స్వభావిక శక్తులను ప్రసాదించాడు. బాహ్య ముక్కు, కన్ను, ముఖం, చెయ్యి, పాదాలు మొదలగువన్ని సర్వ జాతులకు ప్రసాదించబడినట్లే అంతర్గత శక్తులు కూడ అన్నిటికి ప్రసాదించ బడెను. ప్రతి జాతిలో మధ్యేమార్గంగా లేదా అతి తక్కువ లేదా అతి ఎక్కువ రూపంలో ప్రజలు మంచిగా మరియు చెడుగా కూడ ఉంటారు. కాని ధర్మ ప్రభావ రూపంలో ఒక జాతి మంచిగా మారుట లేదా ఏదేని ధర్మంలో మంచితనం ఏర్పడుటకు అసలు కారణం ఆ ధర్మంలో పరిపూర్ణులైన కొందరు అనుయాయులు ఇతర మతాలలో కనిపించని

ఆధ్యాత్మిక మహిమలను ప్రదర్శించినప్పుడు రుజువగును. ఈ ప్రకటన ఇస్లాంలో మాత్రమే గలదని నేను గట్టిగా చెప్తున్నాను.

ఇస్లాం వేలాది ప్రజలను పవిత్ర జీవితపు ఈ స్థాయికి చేర్చెను. తద్వారా దైవుని ఆత్మ వారిలో నివాసమేర్పరచుకొనెనని చెప్పగలం. ఆమోదపు కాంతి వారిలో ఎంతగా ఏర్పడినదనగా వారు దైవ మహిమలకు దర్పణంగా మారారు. ఇటువంటి ప్రజలు ప్రతి శతాబ్దంలో గడిచినారు. వారి పవిత్ర జీవితం సాక్ష్యరహితంగా లేదు. కేవలం నోటితో ప్రకటనలు చేయలేదు. వారి జీవితం పవిత్రమైనదని దేవుడు సాక్ష్యమిచ్చాడు.

పవిత్ర జీవితపు లక్షణంను పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. ఇటువంటి వ్యక్తి ద్వారా మహిమలు వెలువడుతాయి. ఇలాంటి వ్యక్తుల దుఆను అల్లాహ్ తఆలా ఆమోదిస్తాడు, వారితో సంభాషిస్తాడు, ముందస్తుగానే వారికి పరోక్ష వార్తలు తెలుపుతాడు, వారిని బలపరుస్తాడు. ఇటువంటి వేలాది మంది ఇస్లాంలో వచ్చినట్లు మనం చూస్తున్నాము. ఈ కాలంలో ఈ ఉదాహరణను ప్రదర్శించుటకు ఈ విధేయుడు అనగా నేనున్నాను. కాని క్రైస్తవులలో ఇలాంటి వారెక్కడున్నారు. క్రొత్త నిబంధన నిర్ణయించిన సంకేతాల ప్రకారం తమ వాస్తవమైన విశ్వాసం, పవిత్ర జీవితంను నిరూపించగల వారు ఏ దేశంలో ఉన్నారు? ప్రతి వస్తువు తన లక్షణాలతో గుర్తించబడును. ఉదా॥ ప్రతి వృక్షం తన ఫలములతో గుర్తించబడును. కేవలం పవిత్ర జీవితపు ప్రకటనలు కలిగి ఉండి, గ్రంథాలు నిర్ణయించిన సంకేతం ఆ ప్రకటనకు సాక్ష్యమివ్వనిచో ఈ ప్రకటన బూటకమైనది. నిజమైన, స్వచ్ఛమైన విశ్వాసంనకు ఇంజీల్ (క్రొత్త నిబంధన) ఎలాంటి గుర్తును వ్రాయలేదా? అది ఆయా సంకేతాలను అసాధారణమైనవని వ్రాయలేదా? కావున ఇంజీల్‌లో నిజమైన విశ్వాసుల గుర్తులు వ్రాయబడినచో పవిత్ర జీవితపు దావాదారుడైన ప్రతి క్రైస్తవుడు ఇంజీల్ గుర్తుల ప్రకారం పరీక్షించబడవలెను. ఒక ప్రఖ్యాత పాద్రీని ఒక

కడు బీద ముస్లింతో ఆధ్యాత్మిక కాంతి, ఆమోదంలో పోటీ చేయించి చూడండి. ఆ కడుబీద ముస్లిం కంటే ఎక్కువగా ఆ పాద్రీలో కొంచమైనా ఆకాశ కాంతి ఎక్కువున్నచో మేము అన్నిరకాల శిక్షకు అర్హులం. ఇందుకే దీని గురించి నేను అనేకసార్లు క్రైస్తవులకు పోటీగా కరపత్రాలు ఇచ్చాను. ఆకాశ కాంతి నుండి లభించే స్వచ్ఛమైన విశ్వాసం, ఆచరణాత్మక పవిత్ర జీవితం ఇస్లాం తప్ప మరో రకంగా లభించనే లభించదని నేను నిజంగానే చెప్తున్నాను, ఇందుకు నా దేవుడు సాక్ష్యంగా ఉన్నాడు. మాకు లభించిన ఈ పవిత్ర జీవితం అనేది ఏదో కేవలం మా నోటి మాటలే కావు. ఇందుకు ఆకాశ సాక్ష్యాలున్నాయి. ఆకాశ సాక్ష్యం లేనిదే ఒకరి పవిత్ర జీవితం నిరూపితం కాదు. ఒకరి దాగి ఉన్న దాంబికత్వం, అవిశ్వాసంను మనం ఏ విధంగా గుర్తించలేము. ఆకాశ సాక్ష్యం గల పవిత్ర మనస్కులు ఏదేని జాతిలో ఉన్నప్పుడు ఆ జాతి ఇతర ప్రజలు కూడ పవిత్ర జీవితం కలిగి ఉన్నట్లే భావించబడతారు. ఎందుకనగా ఒక జాతి మొత్తం ఒకే ఉనికి అనబుతుంది. ఒకే ఉదాహరణతో రుజువగుతుంది. తద్వారా ఆ జాతికి ఆకాశ పవిత్ర జీవితం లభించవచ్చును. (2✶)

అందుకే నేను క్రైస్తవుల కొరకు ఒక నిర్ణయాత్మక కరపత్రం విడుదల చేశాను. వారికి సత్యం పొందే ఉద్దేశముంటే ఇటువైపు దృష్టి సారించేవారు. నేనిప్పటికి చెప్తున్నాను. విశ్వాసం, పవిత్ర జీవిత ప్రకటన క్రైస్తవులకు కూడ గలదు, ముస్లింలకు కూడ గలదు. రెండు వర్గాలలో దేవుని దృష్టిలో ఎవరి విశ్వాసం ఆమోదించగలదో, ఎవరి జీవితం నిజంగానే పవిత్రమైనదో, ఎవరి విశ్వాసం షైతానీ భావాలు గలదో, ఎవరి పవిత్ర జీవితపు దావా కేవలం అంధకారం, మోసపూరితమో ఇప్పుడు పరీక్షించవలసి ఉంది. కనుక నా దృష్టిలో ఆకాశ సాక్ష్యాలు, ఆమోద లక్షణాలు కలిగి ఉన్న

(2✶) ఇచట మాజీ సంఘటన ప్రవేశపెట్టుట వ్యర్థమగును. ప్రస్తుత సంఘటనలను పోటీగా ప్రదర్శించవలెను. **సమాప్తం.**

విశ్వాసమే నిజమైన, ఆమోదయోగ్యమైన విశ్వాసం. ఆకాశ సంకేతాలు గలదే నిజమైన పవిత్ర జీవితం అనబడును. ఎందుకనగా ప్రకటనను మాత్రమే స్వీకరించదలచినచో మాలో గొప్ప గొప్ప పవిత్ర జీవితం పొందిన వారు గతించారని, ఇప్పటికి ఉన్నారని ప్రపంచంలోని జాతులన్ని ప్రకటన చేస్తున్నాయి. ఇంతటితో ఆగక వారి సత్కర్మలు, ప్రవర్తనలను కూడ ప్రవేశ పెట్టుతున్నాయి. కాని వారి అంతర వాస్తవికతను నిర్ణయించుట కష్టమే. ఒక వేళ క్రైస్తవుల దృష్టిలో కఫ్ఫార (శిలువపై ప్రాణ త్యాగం)ను విశ్వసించుట తో పవిత్ర విశ్వాసం, పవిత్ర జీవితం లభిస్తున్నచో ఇప్పుడు మైదానంలో దిగుట వారి కర్తవ్యమగుతుంది. దుఆ ఆమోదించబడుట, మహిమలు ప్రదిర్శంచుటలో నాతో పోటీ పడవలెను. ఆకాశ సంకేతాలతో వారి జీవితం పవిత్రమని రుజువైనచో నేను ప్రతి ఒక్క శిక్షకు అర్హుడను, ప్రతి అవమానం ను శిక్షగా నాకు విధించవచ్చును. ఆధ్యాత్మికంగా క్రైస్తవ జీవితం చాలా మలిన జీవితమని నేను చాలా గట్టిగా చెప్తున్నాను. మనం అతి మలిన, కుళ్లిపోయిన శవంను అసహ్యించినట్లే భూమ్యాకాశాల దేవుడు వారి విశ్వాస పరిస్థితులను అసహ్యించుకుంటున్నాడు. ఈ మాటలో నేను అసత్యుడననైచో, ఈ మాటలో దేవుడు నాతో లేకున్నచో మృదువుగా, నెమ్మదిగా నా పట్ల నిర్ణయం తీసుకోగలరు. ఆకాశం నుండి అవతరించి, హృదయాలను కాంతి వంతం చేసే పవిత్ర జీవితం క్రైస్తవులలో లేనే లేదని నేను మరల చెప్తున్నాను. ఇంతకు ముందు నేను ప్రస్తావించినట్లు కొందరు స్వభావరీత్యా బుద్ధిమంతులుండుట సాధారణ జాతుల వలె సాధ్యమే. స్వభావ వినమ్రత గురించి నేను చర్చించడం లేదు. ఇటువంటి వినమ్రత, మంచితనం గల వ్యక్తులు ప్రతి జాతిలో ఇంచుమించుగా కొందరుంటారు. చివరికి తాగుబోతులు, దుష్టులకు కూడ ఇది వర్తించును. కాని నేను దేవుని సజీవ సువార్తవాణితో లభించే ఆకాశ పవిత్ర జీవితం గురించి మాట్లాడుతున్నాను. అది ఆకాశం నుండి అవతరిస్తుంది, తనతో

ఆకాశ సంకేతం కలిగి ఉంటుంది. ఇది క్రైస్తవులలో లభించదు. కావున శాపగ్రహీత త్యాగంలో గల ప్రయోజనమేమిటో ఎవరైనా నాకు చెప్పగలరా?

క్రైస్తవులు యేసు క్రీస్తుకు అంటగడుతున్న ఈ మోక్షపు పద్ధతి వివరాలు తెలుపబడిన తర్వాత సహజంగా ఇప్పుడు ఉత్పన్నమగుతున్న ప్రశ్న ఏమిటనగా మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లక్ష్యం కూడ ఇదే శాపగ్రహీత ప్రేమ, శాప గ్రహీత త్యాగంను మానవజాతి పవిత్రత, మోక్షంకు అందిస్తుందా లేక మరో పద్ధతిని చూపిస్తుందా? దీనికి ఇట్లు సమాధానం గలదు. ఈ మలిన, అపవిత్ర పద్ధతితో ఇస్లాం పూర్తిగా దూరమున్నది. ఎలాంటి శాపగ్రహీత త్యాగంను అది ప్రవేశపెట్టదు. అది మాకిట్లు బోధించెను. నిజమైన పవిత్రతను పొందుటకు మేము తమ జీవిత పవిత్ర త్యాగంను ప్రవేశపెట్టవలెను. ఆ జీవితం వినమ్రత నీటితో శుభ్రం చేసి, సత్యం, సహన అగ్నితో పరిశుభ్రం చేసి ఉండవలెను. అతడిట్లు ఉపదేశించెను.

بَلٰىۚ مَنْ اَسْلَمَ وَجْهَهٗ لِلّٰهِ وَهُوَ مُحْسِنٌ فَلَهٗۤ اَجْرُهٗ عِنْدَ رَبِّهٖ ۚ
وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ

*(అల్ బఖరహ్:2/113)* అనగా ఎవరైతే తమ ఉనికిని దేవుని సమక్షంలో పెట్టి, తమ జీవితంను అతని మార్గాలలో త్యాగం చేయునో, సత్కర్మలు చేయుటలో క్రియాశీలకంగా ఉండునో అటువంటి వ్యక్తి దైవ సన్నిధి నుండి తమ ప్రతిఫలం పొందును. అటువంటి వారికి ఎట్టి భయము కాని దుఃఖము గాని దరి చేరదు. అనగా తమ శక్తులన్నిటిని దైవ మార్గంలో వినియోగించి, తన మాటలు, చేతలు, పనులు, విశ్రాంతి రూపంలో జీవితం మొత్తం దేవుని కొరకు మాత్రమే అంకితం చేసి, స్వచ్ఛమైన పుణ్యం చేయుటకు క్రియాశీలకమైన వ్యక్తికి దేవుడు తన దగ్గర నుండి ప్రతిఫలమిచ్చి, భయం, దుఃఖం నుండి మోక్షం ప్రసాదించును.

ఇచట వినియోగించబడిన ఇస్లాం అనే పదమే పవిత్ర ఖుర్‌ఆన్

లోని ఇతర పదాలలో ఇస్తిఖామత్ (స్థిరత్వం) అని నామకరణం చేయ బడెను. అందుకే అతడిటు ఒక దుఆ (ప్రార్థన)ను బోధించెను.

اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ ○ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ

*(అల్ ఫాతిహా: 1/6, 7)* అనగా మమ్ములను స్థిరత్వ మార్గమున అనగా నీతో బహుమానం పొందినవారి మరియు ఆకాశ ద్వారములు తెరువబడిన వారి మార్గమున నిలుపుము. ప్రతి వస్తువు స్థిరత్వ వాస్తవికత దాని అసలు ఉద్దేశమును గమనించి తెలుసుకోవచ్చును. మానవజాతి ఉనికి అసలు ఉద్దేశమేమనగా మానవుడు దేవుని కొరకు పుట్టించబడెను. కావున మానవ స్థిరత్వ వాస్తవికత ప్రకారం శాశ్వత విధేయత కొరకు అతడు జన్మించి నందున పూర్తిగా దేవుని కొరకు అంకితం కావలెను. అతడు తన శక్తి యుక్తులన్నిటితో దేవుని కొరకు అంకితమైనప్పుడు నిస్సందేహంగా అతనిపై బహుమానం అవతరించును. దానినే మరో రకంగా పవిత్ర జీవితం అనవచ్చును. సూర్యుని వైపు కిటికీలు తెరువబడినప్పుడు సూర్య కిరణాలు కిటికీ లోపలికి తప్పక ప్రవేశించునట్లు మీరు చూస్తుంటారు. ఇలాగే మానవుడు దేవుని వైపు చక్కగా నిలబడగా అతనిలో మరియు దేవునిలో ఎలాంటి తెర లేనప్పుడు తక్షణమే ఒక కాంతివంతమైన అగ్ని రవ్వ అతనిపై అవతరించి, అతణ్ణి కాంతివంతం చేస్తుంది, అనంతరం అతని అంతర మలినమును మొత్తం పరిశుభ్రం చేస్తుంది. అప్పుడతడు ఒక నూతన మానవునిగా మారతాడు, ఒక అద్భుత మార్పు అతనిలో ఏర్పడుతుంది. ఆ వ్యక్తికి పవిత్ర జీవితం లభించిందని అనబడుతుంది. ఆ పవిత్ర జీవితంను పొందు స్థానము ఈ ఇహలోకమే. గొప్ప స్థాయిగల వైభవోపేతుడైన అల్లాహ్ ఈ విషయమునే ఈ సూక్తిలో సూచించెను.

مَنۡ كَانَ فِىۡ هٰذِهٖۤ اَعۡمٰى فَهُوَ فِى الۡاٰخِرَةِ اَعۡمٰى وَاَضَلُّ سَبِيۡلًا

*(బనీ ఇస్రాయీల్: 17/73)* అనగా ఇహలోకములో అంధునిగా ఉండి దేవుణ్ణి దర్శించు కాంతి లభించని వ్యక్తి పరలోకములో కూడ అంధునిగానే

ఉండును. సారాంశమేమనగా దేవుణ్ణి దర్శించుటకు ఇహలోకం నుండే మానవుడు ఇంద్రియాలను తీసుకొని వెలతాడు. ఇహలోకంలో ఈ ఇంద్రియాలు లభించని వ్యక్తి, అతని విశ్వాసం కేవలం కథలు, కథనాల వరకే పరిమితమై ఉండినచో అతడు శాశ్వత అంధకారంలోనే ఉండును. సారాంశమేమనగా పవిత్ర జీవితం, స్వచ్ఛమైన మోక్షంను పొందుటకు అల్లాహ్ తఆలా మనకిట్లు బోధించెను. మనం పూర్తిగా దేవునికే అంకితం కావలెను. నిజమైన విశ్వసనీయతతో అతని ఆస్థానంలో మోకరిల్లవలెను, పుట్టించబడిన వాటిని దేవునిగా పిలవడం అనే దుర్బుద్ధి నుండి దూరముండ వలెను. ఇందుకు ముక్కలు ముక్కలుగా చేయబడినను, అగ్నిలో దహనం చేయబడినను దేవుని ఉనికిపై తమ రక్తంతో ముద్ర వేయవలెను. అందుకే దేవుడు మన ధర్మం పేరు ఇస్లాం అని పెట్టెను. తద్వారా మనం దేవుని ఆస్థానంలో తల పెట్టినామని సంజ్ఞ వెలువడవలెను. ఫలితంగా పవిత్రత, స్వచ్ఛమైన మోక్షం పొందుటకు పవిత్ర ఖుర్ఆన్ బోధించిన పద్ధతే బాహ్య ప్రపంచంలో కూడ గలదని ప్రకృతి చట్టం స్పష్టంగా సాక్ష్యమిస్తుంది. చెడు ఆహారం లభిస్తు మంచి ఆహారం లభించక పోవడంతో పశువులు, మొక్కలలో వ్యాధులు ఏర్పడుతున్నట్లు మనం ప్రతి రోజు చూస్తున్నాము. రోగనివారణకు మంచి వస్తువులను అందిస్తు చెడు వస్తువులను ఆపి వేయడమనే పద్ధతిని ప్రకృతి విధించెను. ఉదా॥ వృక్షములను చూడండి! అవి ఆరోగ్యంగా ఉండుటకు రెండు అలవాట్లు కలిగి ఉంటాయి. ఒకటి విడిగా ఉండడంతో ఎండిపోకూడదని తమ వేర్లను భూమి లోపలికి పాతుకుంటూ పోతాయి. రెండవది తమ వేర్ల గుండా భూమి లోని నీటిని తమ వైపు పీల్చుకుంటాయి. ఈ విధంగా వృక్షములు పెరుగుతుంటాయి. కావున ఈ సూత్రమును ప్రకృతి మానవుని కొరకు విధించెను. అనగా అతడు మొదట వినమ్రత, స్థిరత్వంతో తనను తాను దేవునిలో దృఢపరచుకొని, ఇస్తిఘ్ఫార్ (క్షమాపణ యాచించుట)తో పాటు తమ

వేర్లను దైవ ప్రేమలో కలుపుతు మాటలు, చేతలతో కూడిన పశ్చాత్తాపం తో దేవుని వైపు మోకరిల్లడంతో తమ నిరాడంబరత, వినమ్రత కాలువలతో దైవ నీటిని తన వైపు ఆకర్షించిన స్థితిలోనే అతడు విజయం సాధించును. ఈ విధంగా ఇటువంటి నీటిని తన వైపు ఆకర్షించి పాప కుష్ఠిని కడిగి వేసి బలహీనతను దూరం చేసుకుంటాడు.

విశ్వాస వేర్లను దృఢపరచు ఇస్తిఘ్ఫార్‌కు పవిత్ర ఖుర్‌ఆన్‌లో రెండు అర్థాలు వచ్చినవి. ఒకటి ఏమనగా తమ హృదయంను దేవుని ప్రేమలో దృఢపరచుకొని అల్లాహ్ తఆలాతో సంబంధమేర్పరచుకొని ఏకాంత స్థితిలో ఉద్భవించు పాపములను నివారించుకొనుట, దేవునిలో లీనమై అతనితో సహాయం ఆశించుట. ఇది దైవ సమీపుల ఇస్తిఘ్ఫార్. ఒక్క క్షణం కూడ దేవునితో దూరమగుటను తమ వినాశనమని వారు భావిస్తారు. దేవుడు తమను తన ప్రేమలో అంటిపెట్టుకోవాలని వారు ఇస్తిఘ్ఫార్ చేస్తారు. ఇస్తిఘ్ఫార్ రెండవ రకం ఏమనగా పాపం నుండి దూరమై దేవుని వైపు పరుగెత్తుట, వృక్షం భూమిలో పాతుకుపోయినట్లే దేవుని ప్రేమకు బందీ అగుటకు ప్రయత్నించుట. తద్వారా పవిత్ర పోషణ పొంది పాపపు కుష్ఠి, క్షీణత నుండి తప్పించుకోగలడు. ఈ రెండు స్థితుల పేరు ఇస్తిఘ్ఫార్. ఎందుకనగా కప్పివేయు, అణగదొక్కు అర్థం గల 'ఘఫర' పదం నుండి ఇస్తిఘ్ఫార్ అనే పదం వెలువడినది. కనుక ఇస్తిఘ్ఫార్ భావమేమనగా తన ప్రేమలో స్థిరంగా లీనమైన వ్యక్తి పాపమును అణగదొక్కుట, మానవ బలహీనతలు బహిర్గతం కానివ్వకుండా దైవ చద్దరు లోనికి తీసుకొని తమ పవిత్రత నుండి భాగం కల్పించుట. లేదా ఏదేని పాపపు వేరు బహిర్గతమైనను దానిని అణగదొక్కి దాని బహిర్గతపు దుష్ప్రభావం నుండి రక్షించుట. ఎందుకనగా దేవుడు ప్రయోజనంకు చెలిమ. అతని కాంతి ప్రతి అంధకారంను దూరం చేయుటకు అనుక్షణం సిద్ధంగా ఉంటుంది. అందుకే పవిత్ర జీవితంను పొందుటకు చక్కటి మార్గమేమనగా ఆ చెలిమ

వేగంగా మన వైపు కదిలి వచ్చి మొత్తం మలినంను తీసుకొనుటకు మనం ఈ భయంకర స్థితితో భయపడి ఆ పవిత్ర చెలిమ వైపు రెండు చేతులు చాపవలెను. దేవుణ్ణి రాజీ పరచుటకు యదార్థంగానే మనం దేవుని మార్గంలో మరణంను స్వీకరించి తమ ఉనికిని అతని ఆస్థానంలో పెట్టు త్యాగం కంటే గొప్పది మరొకటి లేదు. ఇదే త్యాగంను దేవుడు మనకిట్లు బోధించెను.

لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰى تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ

*(ఆలె ఇమ్రాన్:3/93)* అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మమార్గమున వినియోగించనంత వరకు పరిపూర్ణముగా ధార్మికులు గాలేరు.

పవిత్ర ఖుర్‌ఆన్ మనకు నేర్పించిన ఈ మార్గమే చక్కటి మార్గమని ఆకాశ సాక్ష్యాలు గట్టిగా పిలుపునిస్తున్నాయి. తెలివి కూడ దీనిని సూచిస్తుంది. సాక్ష్యాధారాలతో నిరూపితమైన విషయంతో సాక్ష్యాలు లేని విషయం పోటీ పడలేదు. యేసు క్రీస్తు పవిత్ర ఖుర్‌ఆన్ ప్రకారం నడుచు కొన్నందుకే దేవుని బహుమానం పొందిరి. ఇలాగే ఈ పవిత్ర బోధనను అనుసరించిన వ్యక్తి కూడ యేసు క్రీస్తు వలె మారును. ఈ పవిత్ర బోధన వేలాది మందిని యేసు క్రీస్తుగా మార్చుటకు సిద్ధంగా ఉన్నది, లక్షలాది మందిని మార్చింది కూడ.

ఈ అమాయక, బలహీన మానవుణ్ణి దేవునిగా నిర్ణయించడంతో మీకు లభించిన ఆధ్యాత్మిక ప్రగతి ఏమిటని మేమెంతో వినయం, గౌరవంతో, ఆప్యాయతతో పాద్రీ బోధకులను అడుగుతున్నాం. ఆ ప్రగతిని నిరూపించినచో మేము తీసుకొనుటకు సిద్ధంగా ఉన్నాము. లేనిచో సృష్టిని పూజిస్తున్న ఓ దురదృష్ట ప్రజలారా! రండి మా అభివృద్ధిని చూసి ఇస్లాంలో చేరండి. తమ పవిత్ర జీవితం, పవిత్ర జ్ఞానం, పవిత్ర అభిమానం పట్ల ఆకాశపు సాక్ష్యం కలిగి ఉన్న వ్యక్తి సత్యుడైన విషయం, ఎవరి చేతిలో

కేవలం కథలు, కథనాలున్నాయో అతడు అసత్యుడు, మలినుడనే విషయం నిజం కాదా.

**రెండవ ప్రశ్న (2):-** దైవ ఏకత్వం వైపు మానవులు తిరిగి రావడమే ఇస్లాం ఉద్దేశమైనచో ఇస్లాం ఆరంభంలో యూదులతో ఎందుకు యుద్ధం చేయబడెను? వారి మత గ్రంథాలు దైవ ఏకత్వం తప్ప మరేమి బోధించేది కాదు. ఇలాగే ప్రస్తుతం యూదులు లేదా దైవ ఏకత్వంను విశ్వసించేవారికి మోక్షం పొందుటకు ఇస్లాం స్వీకరించుట అనివార్యమని భావించవలెను?

**సమాధానం:-** మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో యూదులు తౌరాత్ మార్గదర్శకాల నుండి చాలా దూరమై ఉండిరని గుర్తుంచుకోవలెను. వారి పుస్తకాలలో దైవ ఏకత్వమున్న విషయం నిజమే. కాని వారు ఆ దైవ ఏకత్వం నుండి లబ్ది పొందలేకపోతుండిరి. ఏ ముఖ్య ఉద్ధేశంతో మానవుడు పుట్టించబడెనో, గ్రంథాలు అవతరించబడెనో వారు దానిని కోల్పోయి ఉండిరి. దేవుణ్ణి విశ్వసించి, అతని ఏకత్వంను స్వీకరించిన తర్వాత ఆ సంపూర్ణ, పరమ ఉపకారి అయిన దేవుని విధేయత, ప్రీతిలో నిమగ్నమై, అతని అభిమానంలో లీనమగుటయే స్వచ్ఛమైన దైవ ఏకత్వం. వాస్తవంగా ఈ దైవ ఏకత్వం అచరణాత్మకంగా వారి నుండి కనుమరుగై పోయెను. దేవుని వైభవం, గొప్పతనం వారి హృదయాల నుండి మాయమైపోయెను. వారు పెదవులతో దేవుడు, దేవుడు అని పలికేవారు కాని వారి హృదయాలు షైతాన్‌ను పూజించేవి. వారి యదలు ప్రాపంచికం, ప్రాపంచికంను కోరుట, మోసాలు, కుట్రలలో హద్దులు దాటి పోయెను. వారు పుణ్యాత్ములు, సన్యాసులను పూజించేవారు. అతి నిర్లజ్జ పనులకు వారు పాల్పడేవారు. ప్రదర్శన అధికమయ్యెను. మోసాలు పెరిగిపోయెను. నోటితో 'లాఇలాహ ఇల్లల్లాహ్' పలుకుతు మనసులో వేలాది విగ్రహాలను సమకూర్చుకొనుటను మాత్రమే దైవ ఏకత్వమనలే మనుట స్పష్టమైన విషయం. తన పని, కుట్ర, మోసం, ప్రణాళికకు

దేవుని వలె గౌరవమిచ్చు వ్యక్తి లేదా దేవునిపై పెట్టుకోవలసిన నమ్మకం ఏదేని మానవునిపై పెట్టుకున్న వ్యక్తి లేదా తన మనసుకు దేవునికి ఇవ్వవలసిన వైభవం ఇచ్చిన వ్యక్తి ఇలాంటి పరిస్థితులన్నిటిలో అల్లాహ్ తఆలా దృష్టిలో విగ్రహారాధకుడగును. బంగారం లేదా వెండి లేదా రాగి లేదా రాయి మొదలగు దానితో తయారు చేయబడివాటిని నమ్ముకొనబడేదే విగ్రహం కాదు. అల్లాహ్ తఆలా హక్కు అయిన వైభవం ఇవ్వబడుతున్న ప్రతి వస్తువు లేదా వాక్యం లేదా పని దేవుని దృష్టిలో విగ్రహమే. ఇంతటి సున్నితమైన దైవ ఏకత్వ స్పష్టత బైబిల్‌లో లేదనే విషయం నిజమే. కాని పవిత్ర ఖుర్‌ఆన్ ఇలాంటి స్పష్టమైన వివరాలతో నిండి ఉన్నది. ప్రాణం తీసే వ్యాధి వలె నున్న విగ్రహారాధనను ప్రజల హృదయాల నుండి దూరం చేయు ఉద్ధేశంతోనే అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌ను అవతరింప జేసెను. ఆ కాలంలో యూదులు ఇటువంటి విగ్రహారాధనలో నిమగ్నమై ఉండిరి. బైబిల్‌లో ఈ సున్నితమైన బోధన లేనందున బైబిల్ వారిని విడిపించే స్థితిలో లేకుండెను. మొత్తం యూదుల లో వ్యాపించిన ఈ వ్యాధి ఒక సంపూర్ణ వ్యక్తి ద్వారా బహిర్గతమయ్యే ఒక పవిత్ర దైవ ఏకత్వ ఆదర్శంను ఆశిస్తుండెను.

మనం ఏ నిజమైన దైవ ఏకత్వంను అంగీకరించాలని అల్లాహ్ తఆలా ఆశిస్తున్నాడో, దేనితోనైతే స్వచ్ఛమైన మోక్షం ముడిపడి ఉందో అదిట్లు గలదు. ప్రతి భాగస్వామి అనగా విగ్రహం అయినను, మానవుడు అయినను లేదా సూర్యుడైనను లేదా చంద్రుడైనను లేదా తన మనసు అయినను లేదా తన ప్రణాళిక అయినను, కుట్ర, మోసం అయినను మొదలగు వాటన్నిటితో అల్లాహ్ తఆలాను అతని ఉనికి పరంగా అతీతునిగా భావించ వలెను. అతనికి పోటీగా ఎవ్వరిని శక్తిమంతునిగా నిర్ణయించ కూడదు, ఎవ్వరిని ఆహారప్రదాతగా భావించకూడదు, ఎవ్వరిని గౌరవ ప్రదాత లేదా అవమానం కలిగించువానిగా నమ్మకూడదు, ఎవ్వరిని

సహాయకారి, సానుభూతిపరునిగా భావించకూడదు. రెండవదేమనగా తన ప్రేమను అతనికే అంకితం చేయుట, తన ప్రార్థనను అతనికే ప్రత్యేకం చేయుట, తన క్షీణతను అతని వల్లనే భావించుట, తన ఆశలను అతనికే ప్రత్యేకం చేయుట, తన భయంను అతనికే పరిమితం చేయుట. సారాంశమే మనగా ఈ మూడు విషయాలు కలిగి లేనిది నిజమైన దైవ ఏకత్వం అనబడదు. **ప్రథమ: ఉనికిపరంగా దైవ ఏకత్వం:** అనగా అతని ఉనికికి పోటీగా ఉన్న వాటిని మొత్తం లేని విధంగా భావిస్తు వాటిని ఉనికిపరంగా అంతమగు, వాస్తవరహితమని భావించుట. **ద్వితీయ: సద్గుణముల పరంగా దైవ ఏకత్వం:** అనగా పోషించు, దైవత్వ లక్షణాలు అల్లాహ్ తఆలాలో తప్ప మరెవరిలో నిర్ధారించకూడదు. బాహ్యంగా ఉన్న వివిధ పోషకులు, లబ్ధి కలిగిస్తున్న వారిని అతనిచే నడుస్తున్న ఒక వ్యవస్థగా భావించుట. **తృతీయ: తన ప్రేమ, సత్యం, వినమ్రత పరంగా దైవ ఏకత్వం:** అనగా ప్రేమ మొదలగు ఆరాధన అలవాట్లలో ఇతరులను అల్లాహ్ తఆలాకు భాగస్వామిగా భావించకూడదు. అతనిలోనే లీనమగుట. మూడు శాఖలతో కూడిన, మోక్షంనకు మూలమైన ఇటువంటి దైవ ఏకత్వంను యూదులు కోల్పోయి ఉండిరి. వారి మాటలలో దేవుణ్ణి విశ్వసించే ప్రకటన ఉండెను మనసులో లేకుండెనని వారి దుష్కార్యములు స్పష్టంగా సాక్ష్యమిస్తుండెను. ఉదా॥ పవిత్ర ఖుర్ఆన్ యూదులను, క్రైస్తవులను నిందిస్తు ఇట్లనెను. వీరు పాత నిబంధన, క్రొత్త నిబంధనను ఆచరించి ఉంటే వీరికి ఆకాశపు ఆహారంతో పాటు భూమి ఆహారం కూడ లభించేది. అనగా ఆకాశ ఆహారమైన విశ్వాసుని సంకేతములైన ఆకాశపు మహిమలు, దుఆల ఆమోదం, సువార్తవాణీలు, దివ్య స్వప్నములు వారిలో లభించేవి. ఇలాగే భూ ఆహారం కూడ లభించేది. కాని ఇప్పుడు వారు పూర్తిగా ఆకాశ ఆహారంను కోల్పోయారు. భూ ఆహారంను కూడ సత్యంతో కాకుండా ప్రాపంచిక మోసాలతో పొందు

తున్నారు. ఫలితంగా ఆ రెండు ఆహారాలను వారు కోల్పోయారు.

యూదులు, క్రైస్తవులతో యుద్ధాలు జరిగినట్లు నిస్సందేహంగా రుజువగుతుంది. కాని ఆయా యుద్ధాలు ముస్లింల ద్వారా ప్రారంభించబడ లేదు. ధర్మంలో బలవంతంగా ప్రవేశింపజేయుటకు ఈ యుద్ధాలు అస్సలు జరగ లేదు. ఇస్లాం విరోధులు స్వయంగా ముస్లింలను బాధకు గురి చేసి లేదా వ్యతిరేకులకు సహకరించి ఈ యుద్ధాలకు కారకులైనారు. కారణాలు వారి తరపున ఏర్పడినప్పుడు దైవ ప్రకోపం వారిని శిక్షించదలచెను. ఇస్లాంలో ప్రవేశించిన లేదా పన్ను చెల్లించిన వ్యక్తి ఈ శిక్ష నుండి తప్పించు కోవచ్చునని ఈ శిక్షలో కూడ దేవుని కరుణ వెసులుబాటు కల్పించెను. ఈ వెసులుబాటు కూడ దేవుని ప్రకృతి చట్టం ప్రకారమే కల్పించబడెను. ఎందుకనగా దేవుని శిక్ష రూపంలో అవతరించు ప్రతి ఇబ్బంది ఉదా॥ మహమ్మారి లేదా కరువు స్వయానా మానవులకు ఇట్లు దృష్టి కలిగిస్తుంది. అనగా దుఆ, పశ్చాత్తాపము, రోధన, దాన ధర్మాలతో ఈ శిక్షను దాటవేయ వచ్చును. ఎల్లప్పుడు ఇలాగే జరుగుతుంది. కరుణామయుడైన అల్లాహ్ శిక్షను తొలగించుటకు స్వయాన హృదయాలలో సువార్తవాణి వేస్తుంటాడని దీనితో ఆధారం లభిస్తుంది. ఉదా॥ హ్రజత్ మూసా (అ) దుఆలు అనేకసార్లు ఆమోదించబడి ఇస్రాయీల్ సంతతి నుండి శిక్ష దూరము చేయబడెను. సారాంశమేమనగా కఠిన మనస్కులైన విరోధుల కొరకు ఈ యుద్ధాలు శిక్షగా ఉండెను. ఇందులో క్షమించబడుటకు ఒక పద్ధతి కూడ నిర్ణయించ బడెను. కనుక దైవ ఏకత్వంను వ్యాపింపజేయుటకు ఈ యుద్ధాలు చేయ బడెనని భావించుట పొరపాటగును. ఇతర జాతులు హింస, దౌర్జన్యంనకు సంకల్పించినప్పుడు ఈ యుద్ధాలు ప్రాథమికంగా శిక్షించుటకు మాత్రమే సంభవించెనని గుర్తుంచుకోవలెను.

యూదులు ముందుగానే దైవ ఏకత్వంను విశ్వసించేవారు. అయినను వారు ఇస్లాంలో చేరవలసిన అవసరమేముండెను? అనే ప్రశ్న

కు యూదుల హృదయాలలో దైవ ఏకత్వం మిగిలి లేకుండెనని, పుస్తకాలలో మాత్రం లోపాలతో కూడి ఉండెనని మేమిప్పుడే సమాధానమిచ్చాము. కావున దైవ ఏకత్వ సజీవ స్ఫూర్తిని పొందవలసిన అవసరముండెను. ఎందుకనగా దైవ ఏకత్వ నిజమైన స్ఫూర్తి మానవునిలో ఏర్పడనంత వరకు మోక్షం లభించదు. యూదులు మృతుల వలె ఉండిరి, కఠిన మనస్తత్వం, రక రకాల అవిధేయతల వలన ఆ సజీవ స్ఫూర్తి వారిలో లేకుండా పోయెను. దేవునిలో వారికెలాంటి ఆకర్షణ లేకుండెను. లోపాలతో కూడిన బోధనతో పాటు పదాలు, భావాల పరంగా మార్పు, చేర్పులకు లోనైన బైబిల్ సంపూర్ణ స్థాయిలో మార్గదర్శనం చేసే అర్హత కోల్పోయెను. అందుకే దేవుడు సజీవ శాసనాన్ని తాజా వర్షం వలె అవతరింపజేశాడు. వారు వివిధ మోసాలు, తప్పుల నుండి మోక్షం పొంది నిజమైన మోక్షం పొందాలని ఈ సజీవ శాసనం వైపునకు వారిని పిలిచెను. కావున పవిత్ర ఖుర్ఆన్ అవతరణ అవసరాలలో (1) ఒకటి యూదులకు సజీవమైన దైవ ఏతక్వంను బోధించుట. (2) రెండవది వారి తప్పుల గురించి వారిని హెచ్చరించుట. (3) మూడవది బైబిల్‌లో కేవలం సూచన పరంగా ప్రస్తావించబడిన విషయాలు అనగా మనుషులను మరణం తర్వాత సమావేశపర్చు సమస్య, ఆత్మ స్థిరత్వ సమస్య, స్వర్గం మరియు నరకం సమస్యతో పాటు వాటి పరిస్థితుల జ్ఞానం వివరంగా ప్రసాదించుట.

బైబిల్ ద్వారా సత్యపు బీజం పడెననుట నిజమే. ఈ బీజం భవిష్యత్తులో శుభవార్త అందించువాని వలె ఇంజీల్ (క్రొత్త నిబంధన) ముఖం ద్వారా ప్రదర్శించెను. ఒక పంట పచ్చదనం పూర్తి ఆరోగ్యంతో మంచిగా పెరుగుతు దీని తర్వాత మంచి ఫలములు, గుచ్ఛలు వెలువడునని తన ప్రస్తుత స్థితితో శుభవార్త అందించినట్లే సంపూర్ణ శాసనం, పరిపూర్ణ మార్గదర్శకుని ఆగమనం కొరకు శుభవార్తగా ఇంజీల్ అవతరించినది. ఫుర్ఖాన్ (పవిత్ర ఖుర్ఆన్) ద్వారా ఈ బీజం సంపూర్ణ దశకు చేరుకొనెను.

తనతో తెచ్చిన వరంతో అది సత్యం అసత్యంను స్పష్టంగా విడదీసి చూపెను. తౌరాత్ (పాత నిబంధన)లో "దేవుడు సీనాయి నుంచి వచ్చెను మరియు శేయీరు నుండి వారికి ఉదయించెను మరియు పారాన్ కొండ నుండి వారిపై ప్రకాశించెను"!!! [3*] వ్రాసి ఉన్నట్లు అది ధార్మిక జ్ఞానాలను సంపూర్ణ దశకు చేర్చెను.

శాసనంలోని ప్రతి కోణంను సంపూర్ణ రీతిలో పవిత్ర ఖుర్ఆన్ మాత్రమే బోధించెననే విషయం పూర్తిగా నిరూపితమైనది. శాసనపు రెండు పెద్ద భాగాలు గలవు. (1) దేవుని హక్కు (2) మానవుల హక్కు. ఈ రెండు భాగాలను పవిత్ర ఖుర్ఆన్ మాత్రమే పూర్తి చేసెను. మృగాలను మానవులుగా తీర్చి దిద్దుట, మానవులను సత్ప్రవర్తనలు గల మానవులుగా తీర్చిదిద్దుట, సత్ప్రవర్తనలు గల మానవులను దైవస్వరూపులుగా తీర్చి దిద్దుట పవిత్ర ఖుర్ఆన్ లక్ష్యమై ఉండెను. ఈ లక్ష్యంను పవిత్ర ఖుర్ఆన్ ఎంత గొప్పగా తీర్చిదిద్దెననగా తౌరాత్ (పాత నిబంధన) దీని పోటీలో మూగవాని వలె గలదు.

యేసు క్రీస్తు గురించి యూదులు మరియు క్రైస్తవులలో ఉన్న విభేదాలను దూరం చేయుట కూడ పవిత్ర ఖుర్ఆన్ మొత్తం అవసరాలలోని ఒక అవసరముండెను. కావున పవిత్ర ఖుర్ఆన్ ఆయా వివాదాలన్నిటిని పరీక్షించెను. ఉదా॥ పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ సూక్తి

إِذْ قَالَ اللهُ يٰعِيْسٰى إِنِّىْ مُتَوَفِّيْكَ وَرَافِعُكَ إِلَىَّ

(ఆలె ఇమ్రాన్:3/56) ఇదే వివాదంను పరిష్కరించెను. ఎందుకనగా క్రైస్తవుల సందేశహరుడు యేసు క్రీస్తు శిలువపై వ్రేలాడదీయబడెనని యూదులు భావించేవారు. అందుకే బైబిల్ ఆదేశానుసారం అతడు శాపగ్రస్తుడయ్యెను, అతను ఆకాశం వైపు లేపబడలేదు. అతను అసత్యుడ నుటకు ఇదొక నిదర్శనం. మా కొరకు శాపగ్రస్తుడైనాడని క్రైస్తవులు

(3*) ద్వితీయోపదేశ కాండము అధ్యాయం 33 సూక్తి 2. సమాప్తం.

విశ్వసించేవారు. అనంతరం శాపం దూరమై ఆకాశం వైపు లేపబడెను. దేవుడు తన కుడి చేతిలో అతణ్ణి కూర్చోబెట్టుకున్నాడు. ఎలాంటి ఆటంకం లేకుండా ఆకాశం వైపు లేపబడెనని ఈ సూక్తి నిరూపించెను. యూదుల అపోహ ప్రకారం శాశ్వతంగా అల్లాహ్ వైపు లేపబడుటకు విరుద్ధమైన శాశ్వత శాపానికి గురి కాలేదు. లేదా క్రైస్తవుల విశ్వాసం మేరకు కొన్ని రోజులు శాపానికి గురైె తర్వాత అల్లాహ్ వైపు లేపబడలేదు. మరణంతోనే దేవుని వైపు లేపబడెను. ఈ దైవ సన్నిధిలో ప్రాముఖ్యతను కల్పించుట బైబిల్ ఆదేశాలకు విరుద్ధం కాదని అల్లాహ్ తఆలా ఈ సూక్తులలో వివరించెను. ఎందుకనగా బైబిల్ ఆదేశం ప్రకారం ఒక వ్యక్తి శిలువపై మరణించినప్పుడు మాత్రమే అతడు దైవ సన్నిధిని కోల్పోయి శాపగ్రస్తుడగును. కాని కేవలం శిలువను ముట్టుకొన్న లేదా శిలువపై కొంచెం బాధను అనుభవించి మరణించనిచో అతనికి శాపం తగులుట అనివార్యం కాదు. దైవ సన్నిధిలో ప్రాముఖ్యతను కోల్పోవుట తప్పనిసరి కాదు. ఎందుకనగా బైబిల్ ఆకాంక్ష ఏమనగా నేరస్తుల మరణం దేవుని తరపున శిలువ ద్వారా సంభవించవలెను. కావున శిలువపై మరణించిన వ్యక్తి నేర మరణం పొంది శాప మరణానికి కారకుడయ్యెను. కాని యేసు క్రీస్తు శిలువపై మరణించలేదు. అతణ్ణి దేవుడు శిలువపై మరణించకుండా రక్షించెను. నా పరిస్థితి యూనుస్ పరిస్థితిని పోలి ఉండునని అతడు చెప్పెను. కనుక అలాగే సంభవించెను. చేప కడుపులో యూనుస్ మరణించ లేదు అలాగే యేసు క్రీస్తు శిలువపై మరణించ లేదు. అతని ప్రార్థన “ఏలీ ఏలీ లిమా సబక్తానీ” (4✶) ఆమోదించబడెను. మరణించి ఉంటే పేలాతూస్ కూడ శిక్షకు గరయ్యే వాడు. ఎందుకనగా యేసు క్రీస్తు మరణించినచో మీరు శిక్ష అనుభవిస్తారని దేవదూత పేలాతూస్ భార్యకు

(4✶) అనగా నా దైవమా! నా దైవమా! నన్నెందుకు ఒంటరిగా వదిలి వేసావు. (మత్తయి అధ్యాయం 27 సూక్తి 47) సమాప్తం.

వార్తనందించెను. కాని పేలాతూస్ ఎలాంటి శిక్షకు గురి కాలేదు. యేసు క్రీస్తు బ్రతికి ఉండె ననుటకు ఒక సాక్ష్యమేమనగా శిలువపై ఎముకలు విరగ గొట్టలేదు. శిలువపై నుండి దింపిన తర్వాత శిల కుచ్చుకోవడం వలన రక్తం ప్రవహించెను. శిలువ తర్వాత అతడు అనుచరులకు తన గాయం చూపించెను. మరణించిన తర్వాతి జీవితంలో గాయాలుండుట సాధ్యం కాదు. అందుకే యేసు క్రీస్తు శిలువపై మరణించలేదని దీనితో రుజువైనది. తద్వారా అతడు శాపగ్రస్తుడు కూడ కాలేదు. నిస్సందేహంగా అతడు పవిత్ర మరణం పొందెను. దేవుని పవిత్ర ప్రవక్తలందరి వలె అతడు మరణించిన తర్వాత దేవుని సన్నిధిలో ప్రాముఖ్యతను పొందెను.

اِنِّیۡ مُتَوَفِّیۡكَ وَرَافِعُكَ اِلَیَّ

*(ఆలె ఇమ్రాన్:3/56)* వాగ్దానం మేరకు అతడు దేవుని సన్నిధిలో ప్రాముఖ్యతను పొందెను. అతడు శిలువపై మరణించినచో తన మాట ప్రకారం అసత్యునిగా నిలిచేవాడు. ఎందుకనగా అలాంటప్పుడు యూనుస్ (అ) తో అతనికి ఎలాంటి పోలిక ఉండేది కాదు.

యూదులు, క్రైస్తవులలో సుదీర్ఘ కాలం నుండి కొనసాగుతున్న ఈ వివాదంను చివరికి పవిత్ర ఖుర్ఆన్ పరిష్కరించెను. పవిత్ర ఖుర్ఆన్ అవతరించవలసిన అవసరమేమున్నదని ఇప్పటి వరకు క్రైస్తవులు అంటుంటారు. ఓ అవివేకులారా! ఆధ్యాత్మిక అంధులారా! పవిత్ర ఖుర్ఆన్ సంపూర్ణ దైవ ఏకత్వంను తెచ్చెను. సువార్తవాణిని తర్కంతో నిరూపించి చూపెను. దైవ ఏకత్వంను పవిత్ర ఖుర్ఆన్ పరిపూర్ణ దశకు చేర్చెను. దైవ ఏకత్వం, దైవ లక్షణాలను పవిత్ర ఖుర్ఆన్ నిదర్శనాలతో స్థాపించెను. ధార్మిక, వివేకపరమైన నిదర్శనాలతో అల్లాహ్ తఆలా ఉనికిని చూపెను. దివ్య స్వప్నపరంగాను నిదర్శనాలను స్థాపించెను. కథలు, కథనాల రూపం లో నడుస్తున్న ధర్మంను జ్ఞానపరమైన రూపంలో చూపించెను. ప్రతి విశ్వాసాన్ని వివేకపరంగా ప్రదర్శించెను. అసంపూర్ణంగా ఉన్న ధార్మిక

జ్ఞానాలకు పరిపక్వత ప్రసాదించెను. యేసు క్రీస్తు తల నుండి శాప భారంను తొలగించెను. అతను దైవ సన్నిధి పొందిన సత్యమైన ప్రవక్త అని సాక్ష్యమిచ్చెను. ఇంతటి ప్రయోజనంతో కూడిన ఈ పవిత్ర ఖుర్‌ఆన్ ఇప్పటికి రుజువు కాలేదా?

పవిత్ర ఖుర్‌ఆన్ ఎంతో స్పష్టంగా తన అవసరాన్ని నిరూపించెనని గుర్తుంచుకోవలెను. పవిత్ర ఖుర్‌ఆన్ ఎంతో స్పష్టంగా ఇట్లు తెలిపెను.

اِعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يُحْيِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا

*(అల్ హదీద్:57/18)* అనగా మరణించిన భూమిని అల్లాహ్ తఆలా ఇప్పుడు క్రొత్తగా బ్రతికించదలచెనని జ్ఞాపకము పెట్టుకొనుము. పవిత్ర ఖుర్‌ఆన్ అవతరిస్తున్న సమీప కాలంలో ప్రతి జాతి తన ఆచరణను చెడ గొట్టుకొనెనని చరిత్ర సాక్ష్యమిస్తుంది. మీజానుల్ హఖ్ రచయిత పాద్రి ఫండల్ తన నర నరాలలో అసూయ నిండి ఉన్నను పవిత్ర ఖుర్‌ఆన్ అవతరిస్తున్న కాలంలో యూదులు, క్రైస్తవులు తమ ఆచరణను చెడ గొట్టుకొనిరని, పవిత్ర ఖుర్‌ఆన్ అవతరణ వారికొక హెచ్చరికగా నిలిచెనని మీజానుల్ హఖ్ పుస్తకంలో స్పష్టంగా సాక్ష్యమిచ్చెను. యూదులు, క్రైస్తవుల ఆచరణ చాలా వరకు చెడిపోయెనని ఈ అమాయకుడు అంగీకరించినను ఒక బూటకపు ప్రవక్తను పంపి అల్లాహ్ తఆలా యూదులను, క్రైస్తవులను హెచ్చరించదలచెననే సాకును ప్రవేశపెట్టెను. కాని ఇది అల్లాహ్ తఆలాపై ఒక ఆరోపణ. ప్రజలను దుర్మార్గము, దుష్ప్రవర్తనలో పొంది మరింత దుర్మార్గపు వనరులను అందించి కోట్లాది దైవ దాసులను స్వహస్తంతో నాశనం చేయుటకు ఒక ప్రణాళికకు అల్లాహ్ తఆలా సంకల్పించెననే దురలవాటును మనం అల్లాహ్ తఆలాకు అంటగట్ట గలమా. తీవ్ర ఇబ్బందులు, కష్టముల సమయంలో ప్రకృతి చట్టంలో ఇలాంటి అలవాటు కనిపిస్తుందా? విచారము! వీరు ప్రాపంచికంను ప్రేమించి ఎలా సూర్యునిపై ఉమ్మి వేస్తున్నారు. ఒక బలహీనమైన మానవుణ్ణి ఒక వైపు దేవుడని

మరొక వైపు శాపగ్రస్తుడని కూడ అంటారు. మృతిని వలె మానవజాతి మారుతున్న ఈ కాలములో అవతరించినటువంటి మహా గొప్ప ప్రవక్త ఉనికిని వీరు నిరాకరిస్తున్నారు. పవిత్ర ఖుర్‌ఆన్ అవసరమేమున్నదని అంటారు. ఆధ్యాత్మిక అంధులైన ఓ అవివేకులారా! ఎంతటి ఘోరమైన దుర్మార్గంలో పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించెనో ఏ ప్రవక్త కూడ అటువంటి కాలంలో అవతరించలేదు. ప్రపంచాణ్ణి అంధకారంలో పొంది అతడు ప్రకాశింప జేసెను. దుర్మార్గంలో పొంది మార్గదర్శనం ప్రసాదించెను. మృతునిగా పొంది అతడు ప్రాణం పోసెను. ఇంకా నిరూపించవలసిన అవసరం ఏమైనా ఉందా? అంతకు ముందే దైవ ఏకత్వం ఉండెను, ఖుర్‌ఆన్ వచ్చి ఇచ్చిన క్రొత్త వస్తువు ఏమిటి? అని అన్నచో దీని ద్వారా మీ తెలివి తేటలపై మాకు ఇంకా బాధ కలుగుతుంది. గత గ్రంథాలలో దైవ ఏకత్వం గురించి లోపాలు కలిగి ఉండెనని ఇప్పుడే నేను వ్రాశాను. సంపూర్ణంగా ఉండెనని మీరు ఏమాత్రం నిరూపించ లేరు. వాస్తవానికి దైవ ఏకత్వం మనసుల నుండి పూర్తిగా మాయమైపోయెను. పవిత్ర ఖుర్‌ఆన్ మరల దైవ ఏకత్వంను గుర్తు చేసి, దానిని పరిపూర్ణ దశకు చేర్చెను. పవిత్ర ఖుర్‌ఆన్ గుర్తు చేయునదైనందున దాని పేరు 'జిక్ర్' అని పెట్టబడెను. దైవ ఏకత్వం గురించి గత ప్రవక్తలకు తెలియని ఏదైనా క్రొత్త విషయంను బైబిల్ ప్రస్తావించిందా కాస్త కండ్లు తెరిచి ఆలోచించండి. అందరికంటే ముందు ఆదమ్‌కు అనంతరం షీస్‌కు, నూహ్‌కు ఇబ్రాహీమ్‌తో పాటు మూసా కంటే క్రితం వచ్చిన ఇతర ప్రవక్తలకు దైవ ఏకత్వం బోధించబడిన విషయం నిజం కాదా? ఏ నూతన విషయంను ప్రవేశపెట్టెననే విమర్శ బైబిల్‌కు కూడ వర్తిస్తుంది. ఓ వక్రబుద్ధి గల జాతి! దేవుడు రోజు రోజుకు క్రొత్తగా మారడు. ఆదమ్, షీస్, నూహ్, ఇబ్రాహీమ్, ఇస్‌హాక్, యాకూబ్ మరియు యూసుఫ్ కాలంలో ఉన్న దేవుడే మూసా కాలంలో ఉండెను. గత ప్రవక్తలు ప్రస్తావిస్తు వచ్చిన దైవ ఏకత్వంనే

బైబిల్ (పాత నిబంధన) ప్రస్తావించెను.

అదే పాత దైవ ఏకత్వంను బైబిల్ ఎందుకు ప్రస్తావించెననే ప్రశ్న ఇప్పుడు ఉత్పన్నమైనచో దీనికి సమాధానమేమనగా దేవుని ఉనికి, ఏకత్వ విషయం బైబిల్ నుండే ఆరంభం కాక ఆది నుండి కొనసాగుతు వస్తున్నది. నిశ్చయంగా కొన్ని యుగాలలో ఆచరణకు నోచుకోని వలన అధిక ప్రజల దృష్టిలో అగౌరవం, అవమానానికి తప్పక గురైనది. దైవ ఏకత్వం అనే ఈ విషయం పట్ల ప్రజల దృష్టి తగ్గి, విభిన్న రకాల అన్యారాధనలలో నిమగ్నమైనప్పుడు దైవ గ్రంథాలు, దైవ సందేశహరులు విధిగా అవతరిస్తు వచ్చిరి. ఇదే విషయం వేలాది సార్లు ప్రపంచంలో ప్రకాశించెను, వేలాది మార్లు మరల మసకబారి ప్రజలకు కనిపించకుండా అదృశ్యమయ్యెను. అదృశ్యమైనప్పుడు మరల క్రొత్తగా ప్రకాశింపజేయుటకు అల్లాహ్ తఆలా తన ఒక దాసుణ్ణి పంపెను. ఇదే విధంగా ప్రపంచంలో ఒక్కోసారి అంధకారం మరొక్కసారి కాంతి జయం పొందుతూ వచ్చెను. ఎటువంటి సమయంలో అవతరించెను, అతని ద్వారా ఎంత వరకు సంస్కరణ జరిగెననే కోణంలో ప్రతి ప్రవక్తను గుర్తు పట్టుటకు ఇదొక గొప్ప ప్రామాణికం. సత్యాన్వేషణ ఉద్దేశంతో ఇదే విషయంను గ్రహించండి, దుష్టులు, అసూయపరుల చెడు వాక్యముల వైపు దృష్టి సారించకండి. ప్రతి ఒక్కరు నిస్వార్థంగా ఒక ప్రవక్త పరిస్థితులను అనగా అతను అవతరించి ఆ కాలపు ప్రజలను ఎటువంటి స్థితిలో పొంది, తర్వాత వారి విశ్వాసాలు, వారి దురలవాట్లలో ఎలాంటి మార్పు సృష్టించాడని గమనించినచో అత్యవసర కాలంలో ఏ ప్రవక్త అవతరించారో ఎవరు అంత కంటే తక్కువ అవసరమున్న కాలంలో అవతరించారో తప్పక తెలుస్తుంది. రోగులకు వైద్యుని అవసరం ఉన్నట్లే పాపిష్టులకు ప్రవక్త అవసరం ఉంటుంది. రోగులు అధికమైనప్పుడు ఒక వైద్యుని అవసరం ఏర్పడినట్లే పాపిష్టులు అధికమైనప్పుడు కూడ ఒక ప్రవక్త అవసరం ఏర్పడుతుంది.

ఇప్పుడు ఈ సూత్రంను గుర్తుంచుకొని ఎవరైనా అరబ్ చరిత్రను చూసినచో అనగా అరబ్ పౌరులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రభవించక ముందు ఎలా ఉండిరి అనంతరం ఎలా మారిరో చూసినచో నిస్సందేహంగా ఈ అంతిమ కాలపు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను పవిత్ర శక్తి, ప్రభావిత శక్తి, అధిక శుభములలో ఇతర ప్రవక్తలందరిలో ప్రథమ స్థానంలో ఉన్నట్లు భావించును. ఇదే కారణం వలన అతడు ఇతర గ్రంథాలు, ప్రవక్తల అవసరం కంటే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, పవిత్ర ఖుర్ఆన్ అవసరంను ఎక్కువ సాక్ష్యంతో విశ్వసించును. ఉదా॥ యేసు క్రీస్తు ప్రపంచంలో అవతరించి ప్రపంచపు ఏ అవసరాన్ని పూర్తి చేశాడు? అతడు ఏదో ఒక అవసరాన్ని తీర్చినాడనే సాక్ష్యమేమిటి? యూదుల ప్రవర్తనలు, అలవాట్లు, విశ్వాసంలో ఏమైనా పెద్ద మార్పు కలిగించాడా లేదా తమ అనుచరులను పరిశుద్ధ ఆత్మలో శిఖరస్థాయికి చేర్చాడా? వాస్తవానికి ఈ పవిత్ర సంస్కరణలో ఒక్కటి కూడ నిరూపితం కాలేదు. ఆశ, కోరికలతో కూడిన కొందరు వ్యక్తులు అతనికి తోడైనట్లు మాత్రమే రుజువైనది. తుదకు వారు సిగ్గు పడాల్సిన మోసాలకు పాల్పడ్డారు. యేసు క్రీస్తు ఆత్మ హత్య చేసుకున్నచో మానవత్వాన్ని, వివేకంను శాశ్వతంగా మంటగలిపే బుద్ధిహీన పనికి అతడు పాల్పడ్డాడని మాత్రమే నేను అంగీకరించగలను. మానవ చట్టాలు సైతం ఎల్లప్పుడు నేరాలలో పరిగణించే పని ఒక బుద్ధిమంతుడు చేయగలడా? ఎన్నటికి సాధ్యం కాదు. ఏసు క్రీస్తు ఏమి నేర్పినాడు, ఏమి బోధించాడు? అని మేము ప్రశ్నిస్తున్నాం. వివేకం, న్యాయ దృష్టిలో ఎలాంటి ఫలితం లేని శాపగ్రహీత త్యాగమేనా అతను చేసింది.

ఇంజీల్ బోధనలో ఎలాంటి క్రొత్త విశిష్టత లేదని గుర్తుంచు కోవలెను. వాస్తవానికి దానిలోని బోధనంతా తౌరాత్‌లోనే ఉన్నది. దాని అధిక భాగం యూదుల గ్రంథం తాల్మూద్‌లోనే ఇప్పటికి గలదు. మా

పవిత్ర గ్రంథాల నుండి ఈ వాక్యాలు దొంగలించబడ్డాయని యూదుల విద్యావంతులు ఇప్పటి వరకు రోధిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఒక విద్యావంతుడైన యూదుని పుస్తకం నాకు అందినది. అందులో ఇదే విషయంను నిరూపించుటకు అతడు అనేక పుటలను వ్రాశాడు. ఈ వ్యాక్యాలు ఎక్కడెక్కడి నుండి దొంగలించబడ్డాయో అతడు చాలా గట్టిగా సాక్ష్యాలను ప్రవేశపెట్టాడు. ఆయా పుస్తకాలను నేను కేవలం గౌ॥ సిరాజుద్దీన్ కొరకే తెప్పించి ఉంటిని. కాని దురదృష్టవశాత్తు వాటిని చూడక ముందే అతడు ఇక్కడి నుండి వెళ్లిపోయాడు. యూదుల పుస్తకాలలో యేసు క్రీస్తుకు నచ్చిన అంశాల సారాంశమే ఇంజీల్ అని క్రైస్తవ పరిశోధకులు ఒప్పుకుంటారు. కాని చివరికి వీరు చెప్పే విషయమేమనగా ఏదేని క్రొత్త బోధనను తీసుకొచ్చుట యేసు క్రీస్తు బాధ్యత కాదు, తన ప్రాణాన్ని త్యాగం చేయుటకు అతడు అవతరించి ఉండెను. అనగా నేను పదే పదే ఈ పుస్తకంలో ప్రస్తావించుటకు ఇష్టపడని అదే శాప గ్రహీత త్యాగం. సారాంశమేమనగా శాసనం పూర్తి అయినందున యేసు క్రీస్తు క్రొత్త శాసనంతో అవతరించ లేదు. కాని మోక్షం ప్రసాదించుటకు అవతరించాడని, ఇంతకుముందే సంపూర్ణమైన శాసనంనకు పవిత్ర ఖుర్ఆన్ అనవసరంగా పునాది వేసిందని క్రైస్తవులు మోసపోయారు. ఇదే మోసం క్రైస్తవుల విశ్వాసంను నాశనం చేసెను. ఈ విషయం ఏమాత్రం సరికాదని గుర్తుంచుకోవలెను. అసలు వాస్తవం ఏమనగా మానవుడు తప్పులను మరచి పోవుటకు అతీతుడు కాదు. మానవజాతిలో దైవాదేశాలు ఆచరణ రూపంలో ఎల్లప్పుడు స్థిరంగా ఉండే అవకాశం లేదు. అందుకే క్రొత్తగా గుర్తు చేయించువారి, శక్తినిచ్చువారి అవసరము ఉంటుంది. కాని ఈ రెండు అవసరాలకు మాత్రమే పవిత్ర ఖుర్ఆన్ అవతరించలేదు. వాస్తవానికి అది గత బోధనలను సంపూర్ణం, పరిపూర్ణం చేసినది. ఉదా॥ అప్పటి పరిస్థితుల దృష్ట్యా తౌరాత్ (బైబిల్) సమానంగా

ప్రతీకారం తీసుకొనుటకు పట్టుబట్టెను. కాని అప్పటి పరిస్థితుల దృష్ట్యా ఇంజీల్ క్షమించాలని, విస్మరించాలని పట్టుబట్టెను. ఈ రెండు పరిస్థితులలో సందర్భానుసారం వ్యవహరించాలని పవిత్ర ఖుర్‌ఆన్ బోధించెను. ఇలాగే ప్రతి అధ్యాయంలో తౌరాత్ గరిష్ట స్థాయికి వెళ్లగా ఇంజీల్ కనిష్ట స్థాయికి వెళ్ళెను. కాని పవిత్ర ఖుర్‌ఆన్ మధ్యేమార్గంను బోధించెను, సమయం, సందర్భానుసారంను సూచించెను. ఒక రకంగా మూడు గ్రంథాల బోధన అంశం ఒక్కటే. కాని ఒకటి ఒక కోణంను గట్టిగా బోధించగా మరొకటి మరో కోణంను గట్టిగా బోధించెను. మరొకటి మానవ స్వభావంను బట్టి మధ్యేమార్గంను అవలంభించెను. అదే బోధన పద్ధతిని పవిత్ర ఖుర్‌ఆన్ అనుసరించెను. సమయము, సందర్భమును పాటించుటయే సరియైన వివేకం. కావున ఈ వివేకంను పవిత్ర ఖుర్‌ఆన్ మాత్రమే బోధించెను. తౌరాత్ పనికిమాలిన కఠినత్వంను అనుసరించెను. (5✶) ఇలాగే ఇంజీల్ ఒక పనికిరాని క్షమాపణను గట్టిగా సూచిస్తుంది. సందర్భానుసారం వ్యవహరించాలని పవిత్ర ఖుర్‌ఆన్ నొక్కి చెప్తుంది. రక్తం రొమ్ములకు చేరుకున్నప్పుడు పాలుగా మారుతుంది. ఇదే విధంగా తౌరాత్, ఇంజీల్ ఆదేశాలు పవిత్ర ఖుర్‌ఆన్‌లోకి వచ్చినప్పుడు వివేకంగా మారుతాయి. పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించనిచో తౌరాత్, ఇంజీల్ ఒక్కసారి సూటిగా తగిలి వంద సార్లు గురి తప్పిన అంధ బాణం వలె ఉండేవి. సారాంశమే మనగా శాసనం కథల రూపంలో తౌరాత్ నుండి వచ్చి ఉదాహరణల వలె ఇంజీల్ ద్వారా బహిర్గతమై పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా వివేక రూపంలో సత్యాన్వేషులకు లభించెను.

పవిత్ర ఖుర్‌ఆన్‌తో తౌరాత్, ఇంజీల్ ఎలా పోటీ పడగలవు.

(5✶) ఈ కఠినత్వం, మృదుత్వం తమ తమ కాలం, జాతి అప్పటి స్థితిని బట్టి సమంజస బోధనగానే ఉండెను. కాని విస్మరించలేని స్వచ్ఛమైన బోధన కాదు. సమాప్తం.

పవిత్ర ఖుర్‌ఆన్‌లోని మొదటి అధ్యాయంతో పోటీ పడదలచినచో అనగా అల్ ఫాతిహా అధ్యాయం. ఇందులో కేవలం ఏడు సూక్తులు గలవు. ఎంత గొప్ప పద్ధతిలో, అద్భుత రీతిలో ప్రకృతి వ్యవస్థ ప్రకారం ఈ అధ్యాయంలో వందలాది జ్ఞానాలు, ధార్మిక అంశాలు, ఆధ్యాత్మిక వివేకములు ప్రస్తావించబడ్డాయో వాటిని మూసా గ్రంథం లేదా యేసు క్రీస్తు గ్రంథం ఇంజీల్లోని కొన్ని పుటల నుండి చూపించుటకు జీవితాంతం ప్రయత్నించినా ఆ ప్రయత్నం విఫలమగును. ఈ విషయం కేవలం నోటి మాట కాదు. వివేకపరమైన జ్ఞానాలలో ఫాతిహా అధ్యాయంతో పోటీ పడే శక్తి తౌరాత్, ఇంజీల్‌కు లేదనే విషయం వాస్తవమైనది. గౌ॥ పాద్రీలు మా ఏ మాటను విననందున మేమేమి చేయగలం, తీర్పు ఎట్లు వెలువడ గలదు. జ్ఞానాలు, వాస్తవాలను ప్రస్తావించుట, దైవ శాసన విశిష్టతలను బహిర్గతం చేయుటలో వారు తమ తౌరాత్ (పాత నిబంధన), ఇంజీల్ (క్రొత్త నిబంధన)లను సంపూర్ణమని భావిస్తున్నచో మేము వారికి ఐదు వందల (500/-) రూ॥లు నగదు చెల్లించుటకు సిద్ధంగా ఉన్నాము. మేము ఫాతిహా అధ్యాయం నుండి ప్రవేశ పెట్టిన శాసన వాస్తవాలు, జ్ఞానాలు, తీర్చిదిద్దిన వివేకం, దైవ శాసన ప్రత్యేకతలు, విశిష్టతలను వారు సుమారు 70 వరకు ఉన్న తమ పెద్ద పెద్ద పుస్తకాల నుండి చూపించవలెను. ఈ నగదు తక్కువ ఉన్నచో వారి విన్నపం మేరకు మాకు సాధ్యమైనంత వరకు మేము పెంచెదము. స్పష్టమైన తీర్పు కొరకు మేము మొదట ఫాతిహా అధ్యాయపు ఒక విశ్లేషణ సిద్ధం చేసి ముద్రించి చూపించెదము. ఫాతిహా అధ్యాయంలో పొందుపర్చబడిన విజ్ఞానాలు, వాస్తవాలు, దైవ శాసనపు విశిష్టతలన్నిటిని వివరంగా ప్రస్తావింతుము. కావున ఫాతిహా అధ్యాయమునకు పోటీగా విజ్ఞానాలు, వాస్తవాలు, దైవ శాసనపు విశిష్టతలను మహిమాన్విత రూపంలో, మానవ పుస్తకంలో లభించుట అసాధ్యమైన రీతిలో గౌ॥ పాద్రీలు ప్రవేశపెట్టవలెను. వారిలా

పోటీ పడిన తర్వాత ఇతర జాతుల నుండి ముగ్గురు న్యాయమూర్తులు ఫాతిహా అధ్యాయంలో గల విజ్ఞానాలు, వాస్తవాలు, దైవ శాసనపు విశిష్టతలన్నీ వారు ప్రవేశపెట్టిన పంక్తుల నుండి రుజువైనవని చెప్పినచో వారి తృప్తి కొరకు ముందుగానే అప్పగించిన ఆ 500/- రూ॥లను మేము చెల్లించుటకు సిద్ధంగా ఉన్నాము.

ఇటువంటి పోటీకి సిద్ధమగుటకు ఏ పాద్రీకి అయినా ధైర్యము గలదా? దేవుని సృష్టి ప్రకృతి అద్భుతాలతో నిరూపితమైనట్లే దైవ శాసనం దైవ శక్తులతోనే నిరూపితమగుతుంది. ఉదా॥ ఆకాశంలో వేలాది నక్షత్రాలు ఉన్నాయి. ఒక బుద్ధిహీనుడు ఇట్లు వాదించవచ్చును. 'కొన్ని నక్షత్రాలను చూపుతు వీటి అవసరం ఏమిటని అంటూ వీటిని దేవుడు సృష్టించలేదని అన్నచో లేదా కొన్ని మొక్కలను లేదా రాళ్లను లేదా పశువుల పేర్లు చెప్పి ఇవి లేకున్నా ఇతర మొక్కలు మొదలగు వాటితో పని జరగవచ్చును. కావున వీటిని దేవుడు సృష్టించలేదు.' అందుకే ఇలా నమ్మేవాడు అవివేకి లేదా బుద్ధిహీనుడు తప్ప మరెవడు కాగలడు.

మానవ ఆత్మ సంపూర్ణమగుటకు అవసరమున్న సకల విశిష్టతల సంకలం పవిత్ర ఖుర్ఆన్ అను విషయం గర్తుంచుకోవలెను. తౌరాత్‌కు పవిత్ర ఖుర్ఆన్‌కు మధ్య గల ఉదాహరణ ఇట్లు గలదు. ప్రయాణికుల ఒక సత్రముండెను. అది తీవ్రమైన తుఫానులు, భూకంపాల వలన నేట మట్టం అయ్యెను. తద్వారా ఆ ప్రయాణికుల సత్రం ఒక ఇటుకల కుప్పగా మారెను. వంట గది ఇటుకలు మరుగుదొడ్డిలో, మరుగుదొడ్డి ఇటుకలు వంటగదిలో పడినవి. అనగా గృహం మొత్తం తలక్రిందులయ్యెను. అప్పుడు ప్రయాణికుల పట్ల ఆ సత్రం యజమానికి దయ కలిగెను. కావున అతడు వెంటనే ఆ ప్రయాణికుల పాత సత్రం బదులు మరొక గొప్ప, విశ్రాంతి నిచ్చు క్రొత్త సత్రం సిద్ధం చేసెను. అది పాత దానికంటే మెరుగైనది, అన్ని రకాల సౌకర్యమిచ్చు గదులు మంచి పద్ధతిలో అందులో

ఉండెను. ఆ గృహంలో లేని సౌకర్యం అంటూ లేకుండెను. ఆ యజమాని ఈ రెండవ సత్రంలో పాత సత్రపు కొన్ని ఇటుకలను అమర్చెను. అలాగే మరికొన్ని క్రొత్త ఇటుకలు, కలప మొదలగు సామాగ్రిని ఆ గృహానికి సరిపడా వినియోగించెను. పవిత్ర ఖుర్ఆన్ ఇదే రెండవ నూతన సత్రమని గుర్తుంచుకోవలెను. కనులున్న వారు దర్శించగలరు.

సమయం, సదర్భంను బట్టి ప్రతి ఒక్క జ్ఞానంను అవసరమున్న మేరకు ప్రస్తావించుటయే నిజమైన, పరిపూర్ణ బోధన అయినప్పుడు తౌరాత్, ఇంజీల్‌లో అవి ఎందుకు లేవు, పవిత్ర ఖుర్ఆన్ ఆ రెండు విషయాలను సంపూర్ణ దశకు ఎలా చేర్చెననే విమర్శకు ఇచట సమాధానం ఇవ్వవలసిన అవసరమున్నది. కావున దీనికి సమాధానమిట్లు గలదు. ఈ తప్పిదం తౌరాత్ లేదా ఇంజీల్‌ది కాదు. ఇది ఆయా జాతుల తప్పిదం. హజ్రత్ మూసా(అ)కు సంబంధించిన యూదులు నాలుగు వందల సంవత్సరాల వరకు ఫిర్ఔన్ బానిసలుగా ఉండిరి. ఒక సుదీర్ఘ కాలం వరకు హింసకు గురై పీడితులుగా ఉన్నందున న్యాయం, నీతి, నిజాయితి పట్ల అవగాహన కోల్పోయిరి. పరిపాలకుడు, నాగరికుడు, గురువు నీతిమంతుడైనచో పౌరులు కూడ ఆ నీతిని తెలుసుకుంటారనేది ప్రకృతి చట్టం. తద్వారా వారు కూడ సహజంగానే న్యాయ ప్రవర్తన వైపు ఆకర్షితులైతారు. నాగరికత, సభ్యత వారిలో కూడ ఏర్పడి న్యాయ గుణాలు తమ వైభవంను చూపుతాయి. కాని పరిపాలకుడు క్రూరుడైనచో పౌరులు కూడ ఆ హింస, దౌర్జన్యం నుండి కొంత అలవర్చుకుంటారు. వారిలోని అధికులు న్యాయ గుణంను కోల్పోతారు. కావున ఇదే గతి ఇస్రాయీల్ సంతతికి పట్టెను. వారొక సుదీర్ఘ కాలం వరకు ఫిర్ఔన్ లాంటి క్రూర రాజు పాలనలో పౌరులుగా ఉండి వివిధ రకాల హింసలకు బలై, న్యాయ స్థితిని పూర్తిగా మరచిపోయారు. కావున హజ్రత్ మూసా (అ) తమ కర్తవ్యంగా వారికి మొట్ట మొదట న్యాయాన్ని బోధించవలసి ఉండెను.

అందుకే న్యాయ రక్షణ గురించి తౌరాత్‌లో చాలా గట్టిగా సూక్తులు లభిస్తాయి. ఇలాగే కరుణ పట్ల కూడ తౌరాత్‌లో కొన్ని సూక్తులు ఉన్నట్లు తెలుస్తుంది. కాని గమనించినచో ఇటువంటి సూక్తులు కూడ న్యాయ హద్దులను రక్షించుటకు అనుచిత భావాలను, అనవసర కుట్రలను నివారించుటకే ప్రస్తావించబడినట్లు తెలుస్తుంది. ప్రతి చోట న్యాయ చట్టాలను న్యాయాన్ని రక్షించుటయే అసలు ఉద్దేశమన్నది వాస్తవం. కాని ఇంజీల్‌ను చదవడంతో ఈ ఉద్దేశం స్పష్టం కాదు. ఇంజీల్‌ను పఠించినచో క్షమించుట, ప్రతీకారం తీసుకోకూడదనే అంశంపైనే అధిక దృష్టి సారించ బడెను. మనం ఇంజీల్‌ను శ్రద్ధతో లోతైన దృష్టితో చదివినచో దాని అంశాలతో ఇట్లు స్పష్టమగుతుంది. ఈ గ్రంథ రచయిత తన పాఠకులు మృదుత్వం, సహనం, ప్రతీకారంను విడిచిపెట్టు పద్ధతిని పూర్తిగా విస్మరించారని విశ్వసిస్తున్నాడు. తన పాఠకులు ప్రతీకారం తీసుకొనుటను ఆశించకూడదని, సహనం, భరించుట, క్షమించుట, విస్మరించుటను అలవర్చుకోవాలని రచయిత ఆశిస్తున్నాడు. దీని ముఖ్య కారణమేమనగా హజ్రత్ ఈసా అలైహిస్సలాం కాలంలో యూదుల ప్రవర్తనల స్థితి చాలా వరకు దిగజారిపోయి ఉండెను. వాజ్యం మోపుటలో, కుట్రలలో వారు తీవ్రస్థాయికి చేరుకొనిరి. దయ, క్షమించు అలవాట్లు పూర్తిగా వారిలో లేకుండా పోయెను. ఇదే కారణం వలన మేము న్యాయ చట్టంనకు మద్ధతుదారులం. వాస్తవానికి ఇంజీల్ ఉపదేశాలు ప్రత్యేక కాలమునకు పరిమితమైనట్లే లేదా ఆయా చట్టం ప్రత్యేకంగా ఒక జాతికి పరిమితమైనట్లే వారికి వినిపించబడెను. కాని ఇది చట్ట నిజమైన స్థితి కానందున పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించి దానిని తొలగించెను.

పవిత్ర ఖుర్‌ఆన్‌ను మనం స్వచ్ఛమైన హృదయంతో, శ్రద్ధతో చూస్తూ, దాని ఉద్ధేశంను లోతుగా పరిశీలించినచో మనకిట్లు స్పష్టంగా కనిపిస్తుంది. తౌరాత్ యుద్ధాలు, ప్రతీకార చట్టాలతో నిరూపితమైనట్లు

తౌరాత్ మాదిరిగా ప్రతీకారం, కఠినత్వంను పవిత్ర ఖుర్ఆన్ బోధించలేదు. లేదా ఇంజీల్ మాదిరిగా పూర్తిగా క్షమించుట, సహనం, విస్మరించుటను బోధించలేదు. వాస్తవానికి పదే పదే మంచిని బోధించాలని, చెడును నిర్మూలించాలని బోధించెను. అనగా ఇట్లు ఆదేశించెను. వివేకం, శాసనం, సందర్భం ప్రకారం ఏది మేలైతే దానినే ఆచరించండి. వివేకం, శాసనం దేనిని విమర్శించునో, అయిష్టమైన కోవకు చెందిన దానిని విడిచి పెట్టండి. పవిత్ర ఖుర్ఆన్‌ను చూసినచో అది తన చట్టాలను, హద్దులను, ఆదేశాలను జ్ఞానం, వివేకపరంగా మన హృదాయాలలో నాటుటకు ప్రయత్నిస్తున్నట్లు మనకు తెలుస్తుంది. ఎందుకనగా అది ఒక వ్యక్తిగత ఆదేశం మరియు హెచ్చరికల కారాగారంలో మనలను బంధించుటకు ఇష్టపడడం లేదు. అది తన పవిత్ర శాసనాన్ని, చట్టాలు, సూత్రాలను ప్రస్తావిస్తుంది. ఉదా॥ అదొక సంపూర్ణ శాసన హోదాలో ఇట్లు ఆదేశిస్తుంది. మీరు సత్కర్మలను ఆదేశించండి. దౌష్ట్యములను ఆపండి. ఈ రెండు పదాలు అనగా సత్కర్మలు, దౌష్ట్యములు పరిపూర్ణ పదాలు. ఇవి శాసన చట్టాలకు జ్ఞాన స్థాయిని అందిస్తున్నవి. వాస్తవమైన సత్కర్మ ఏమిటని ఈ బోధన ద్వారా మనం ప్రతి చోట ఆలోసించవలసి ఉంటుంది. ఉదా॥ ఇప్పుడు మల్లయ్య మన దృష్టిలో ఒక నేరానికి పాల్పడెను. అతణ్ణి దండించుట మంచిదా లేదా క్షమించుట మంచిదా. ఒక వ్యక్తి అంగరంగ వైభవంగా తన కుమారుని వివాహం చేయుటకు, పటాకాలు కాల్చుటకు, పాటలు పాడే మహిళలు, బాజా బజంత్రీలతో తమ వంశ ఆచారాల ప్రకారం ఈ ఆచారంను పూర్తి చేయుటకు మనతో ఉదా॥ వెయ్యి రూపాయలు అడుగుతున్నాడు. అలాంటప్పుడు మనం అతనికి ఇవ్వవచ్చునా! కాని మనం సత్కర్మల ఆదేశం, దౌష్ట్యముల నివారణ చట్టం ప్రకారం ఇలాంటి దానంతో మనం ఎలాంటి వ్యక్తికి సహాయం చేస్తున్నామో గమనించవలెను. సారాంశమేమనగా ఈ విధంగా పవిత్ర ఖుర్ఆన్ మన ధార్మిక, ప్రాపంచిక

అభివృద్ధి కొరకు మన ప్రతి సత్కర్మలో సమయం, సందర్భంను జోడించెను.

ఇప్పుడు నేను గౌ॥ సిరాజుద్దీన్ గారి రెండవ ప్రశ్నకు సమాధానం పూర్తిగా ఇచ్చాను. దైవ ఏకత్వంను ఒప్పించుటకు ఇస్లాం యూదులతో యుద్ధం చేయలేదని ఇంతకు ముందే నేను వ్రాశాను. వాస్తవానికి ఇస్లాం విరోధులు తమ దౌష్ట్యముల వలన తామే యుద్ధాలకు కారకులైనారు. ముస్లింలను హత్య చేయుటకు కొందరు మొదట ఖడ్గంతో దాడి చేశారు. మరికొందరు వారికి సహకరించారు. ఇంకొందరు ఇస్లాం ప్రాచారాన్ని అడ్డుకొనుటకు అనవసరంగా ఆటంకం కలిగించారు. కావున ఈ కారణాలన్నిటి వలన దుష్టులను క్షించుటకు, గుణపాఠం చెప్పుటకు, దౌష్ట్యమును నిలువరించుటకు అల్లాహ్ తఆలాయే ఆయా దుష్టులను ఎదురించుటకు యుద్ధాలకు ఆదేశించెను. 13 సం॥ల వరకు తమకు పూర్తి శక్తి లభించనందున మాత్రమే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వ్యతిరేకులతో యుద్ధం చేయలేదనే విషయం పూర్తిగా క్రూరమైనది, పీడనంతో కూడినది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విరోధులు 13 సం॥ల వరకు మక్కాలో చేసిన దౌర్జన్యములు, రక్తపాతంనకు దూరంగా ఉంటూ, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయవలెనని లేదా దేశం నుండి బహిష్కరించాలని తాము స్వయంగా ప్రణాళిక రచించకుండా ఉండినను, తమ వ్యతిరేకులు దాడి చేయకున్నను మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వతహాగా మదీనాకు వెళ్లి ఉంటే ఇటువంటి అపోహలకు ఆవకాశముండేది. కాని పదమూడు సం॥ల కాలంలో మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శత్రువుల ప్రతి హింసపై సహనం పాటించిరని మరియు దౌష్ట్యమును ఎదురించకూడదని అనుచరులను గట్టిగా ఆదేశించిన విషయం మన వ్యతిరేకులకు కూడ తెలిసినదే. ఫలితంగా వ్యతిరేకులు చాలా మందిని హత్య చేశారు. పేద ముస్లింలను దండించి తీవ్రంగా గాయపర్చిన

సంఘటనల లెక్కే లేదు. తుదకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు కూడ దాడి చేసిరి. కావున ఇటువంటి దాడి సందర్భంన దేవుడు తన ప్రవక్తను దుష్ట శత్రువుల నుండి రక్షించి మదీనాకు చేర్చెను. అనంతరం ఇట్లు శుభవార్త అందించెను. ఖడ్గంతో దాడి చేసినవారు ఖడ్గంతోనే నాశనం చేయబడుదురు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కొంత సమూహం ఏర్పడిన తర్వాత ముందుగానే హృదయంలో నున్న రహస్య సంకల్పం బహిర్గతమయ్యేననే అర్థమవుతుందా! నీతి నిజాయితితో ఆలోసించండి. విచారం! వేలాది విచారం! ధార్మిక అసూయ వలన క్రైస్తవ ధర్మ మద్ధతుదారులు ఎంత వరకు దిగజారినారు. మదీనాకు చేరుకున్న తర్వాత మక్కావారు వెంబడిస్తున్నందున సంభవించిన ఇస్లాం మొదటి యుద్ధంలో ఎంత సమూహం ఏర్పడెనో కూడ వీరు గ్రహించరు. అందులో మొత్తం ముస్లింల సంఖ్య మూడు వందల పదమూడు (313) ఉండెను. బద్ర్ మైదానంలో హాజరైన వారిలో కూడ అధికంగా అనుభవరహిత నవయువకులే ఉండిరి. గమనించవలసిన విషయం ఏమనగా ఇంత కొద్ది మందిని నమ్ముకొని అరబ్‌లోని మొత్తం వీరులు, యూదులు, క్రైస్తవులు మరియు లక్షలాది మందితో పోరాడుటకు మైదానంలో దిగుటకు వివేకం ఆదేశించగలదా?!!! మానవుడు శత్రువులను అంతమొందించుటకు, తన విజయం కొరకు ఆలోచించిన ప్రణాళికలు, సంకల్పముల ఫలితం ఈ యుద్ధం కాదని దీనితో స్పష్టమగుతుంది. అలాంటప్పుడు కనీసం ముప్పై (30), నలభై (40) వేల సైన్యంను సమకూర్చుకొనుట అనవార్యమై ఉండేది. అనంతరం లక్షలాది మందితో పోరాడవచ్చును. బాహ్య వనరులను నమ్ముకొని కాక ఈ యుద్ధం తప్పనిసరి సమయంలో దేవుని ఆదేశంతో చేయబడినదని స్పష్టమగుతుంది.

ఇచట మరో విమర్శకు సమాధానం ఇచ్చుట తప్పనిసరి. అదేమనగా దైవ ఏకత్వం, సత్కర్మలు దేవుని ప్రేమ, భయంతో వెలువడ

వలసి ఉండగా యూదులు ఇస్లాం వైపు ఎందుకు ఆహ్వానించబడిరి. ఆచరణాత్మకంగా దైవ ఏకత్వంనకు కట్టుబడి ఉన్న, దైవ విధేయతను పూర్తిగా పాటిస్తున్న ఒక్క వ్యక్తి కూడ యూదులలో లేకుండెనా? దీనికి సమాధానమేమనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ కాలంలో అధిక యూదులు, క్రైస్తవులు అవిధేయులుగా ఉండిరి. పవిత్ర ఖుర్‌ఆన్ ఈ విషయమునిట్లు సూచించెను.

وَاَكْثَرُهُمْ فٰسِقُوْنَ

*(అత్తౌబహ్: 9/8)* అనగా వీరిలో అనేకులు ఒప్పందములను భంగపరచు వారుందురు. అధికులు అవిధేయులుగా ఉన్నందున వారు ఆచరణ రూపంలో దైవ ఏకత్వ నియమాలను, సత్కర్మలను విస్మరించిరి. అందుకే అల్లాహ్ తఆలా కరుణ వారి సంస్కరణ కొరకు తన ప్రాచీన పద్ధతి ప్రకారం వారి వైపు ఒక ప్రవక్తను పంపించెను. ఒక వేళ వారిలో అరుదుగా ఎవరో ఒకరు దైవ ఏకత్వవాది, సత్యమూర్తిగా ఉండినను దైవ ప్రవక్తను నిరాకరించినందున అతడు సత్యవంతునిగా తన ఉనికిని కోల్పోయెను. చిన్న పాపం మానవుని హృదయంను అంధకారంలో పడవేయును. కనుక దేవుని ప్రవక్త యొక్క అవిధేయుడు, అతనితో శత్రుత్వం నెరపు వ్యక్తి ఎలా పవిత్ర మనస్కునిగా ఉండగలడు?

**మూడవ ప్రశ్న(3):** మానవుడు దేవుణ్ణి ప్రేమించుట, దేవుడు మానవుణ్ణి ప్రేమించుట గురించి ప్రత్యేకంగా ముహబ్బత్ లేదా హుబ్బ్ (ప్రేమ) క్రియ ఉపయోగించిన పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులు ఏవి?

**సమాధానం:** దేవుడు తప్ప మరో ఆరాధ్యుడు లేని విధంగానే తన ప్రేమ ప్రకారం కూడ అతనికి సమానుడు మరెవ్వడు లేడని భావించుటయే పవిత్ర ఖుర్‌ఆన్ అసలైన ఉద్దేశం. అనుక్షణం ముస్లింలు జపిస్తున్నటువంటి لَآ اِلٰهَ اِلَّا اللّٰه ను ఇది సూచిస్తుంది. ఎందుకనగా ఈ పదం ا ل ه - و ل ه అక్షరాల నుండి వెలువడెను. దీని అర్థం ఆరాధించబడే, ప్రార్థించబడే ఉనికి.

ఇలాంటి వాక్యంను తౌరాత్ లేదా ఇంజీల్ బోధించలేదు. పవిత్ర ఖుర్ఆన్ మాత్రమే దీనిని బోధించెను. ఈ వాక్యం ఇస్లాం పతకం అన్నట్లు ఇది ఇస్లాంతో ముడిపడి ఉన్నది. ఇదే వాక్యం మస్జిదుల గోపురాల నుండి ఐదు పూటలు గట్టిగా పలుకబడుతుంది. దీనితో అందరు అనగా క్రైస్తవులు, హిందువులు కోపగించుకుంటారు. దేవుణ్ణి ప్రేమతో స్మరించుట వారి దృష్టిలో పాపమని తెలుస్తుంది. ఇది ఇస్లాం విశిష్టత మాత్రమే. వేకువ జామున ఇస్లామీ ముఅజ్జిన్ (పిలుపునిచ్చు వ్యక్తి) గట్టిగా ఇట్లు పిలుపునిస్తాడు. اَشْهَدُ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ అనగా అల్లాహ్ తప్ప మరెవరు మన ప్రియమైన అభిమాని, ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. మధ్యాహ్నం తర్వాత మస్జిదుల నుండి మరల ఇదే పిలుపు వినబడుతుంది. అనంతరం అస్ర్ సమయంలో కూడ ఇదే పిలుపు, మరల మగ్రిబ్ సమయంలో కూడ ఇదే పిలుపు, మరల ఇషా సమయంలో కూడ ఇదే పిలుపు వస్తూ ఆకాశానికి చేరుతుంది. ప్రపంచంలోని మరేదైనా ధర్మంలో ఇటువంటి దృశ్యం కనిపిస్తుందా?!!

ఇంకా ఇస్లాం పద భావన కూడ ప్రేమనే సూచిస్తుంది. ఎందుకనగా వైభవోపేతుడైన అల్లాహ్ ఆస్థానంలో తన తల పెట్టుట, స్వచ్ఛమైన హృదయంతో త్యాగమగుటకు సిద్ధంగా ఉండుటయే ఇస్లాం భావం అనబడును. ఈ ఆచరణాత్మక స్థితి ప్రేమ చెలిమ నుండి మాత్రమే వెలువ డుతుంది. పవిత్ర ఖుర్ఆన్ మాటల వరకే ప్రేమను పరిమితం చేయలేదని, ఆచరణ రూపంలో కూడ ప్రేమ, త్యాగ పద్ధతిని బోధించెనని ఇస్లాం పదం ద్వారా సైతం స్పష్టమగుతుంది. ఒక వ్యవస్థాపకుడు తన ధర్మానికి ఇస్లాం అని నామకరణం చేసిన ధర్మం ప్రపంచంలో మరొక్కటి ఉన్నదా? ఇస్లాం ఎంతో ప్రియమైన పదం. స్వచ్ఛత, వినమ్రత, ప్రేమ అర్థంతో ఇది బాగా పూరించబడి ఉంది. ఇస్లాం నామం గల ధర్మం చాలా పవిత్రమైనది. ఇలాగే దేవుని ప్రేమ గురించి అల్లాహ్ తఆలా ఇట్లు బోధించెను.

وَالَّذِيْنَ اٰمَنُوْٓا اَشَدُّ حُبًّا لِّلّٰهِ

*(అల్ బఖరహ్:2/166)* అనగా అల్లాహ్ పట్ల దృఢమైన విశ్వాసమున్న వారు అల్లాహ్‌నే ప్రేమింతురు. మరో చోట ఇట్లు ఉపదేశించెను.

فَاذْكُرُوا اللّٰهَ كَذِكْرِكُمْ اٰبَآءَكُمْ اَوْ اَشَدَّ ذِكْرًا

*(అల్ బఖరహ్:2/201)* అనగా మీ పితరులను స్తుతించినట్లే, అంతకంటే అధికముగనే అల్లాహ్‌ను స్తుతింపుము. ఇలాగే మరో చోట ఇట్లు బోధించెను.

قُلْ اِنَّ صَلَاتِيْ وَنُسُكِيْ وَمَحْيَايَ وَمَمَاتِيْ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ *(అల్ అన్ఆమ్:6/163)*

అనగా "నా ప్రార్థనలు (నమాజ్), బలి దానం, త్యాగం, నా జీవితం, నా మరణం సర్వలోక ప్రభువైన అల్లాహ్ కొరకే"నని నీవు పలుకుము. అనగా నన్ను అనుసరించదలచిన వారు కూడ ఈ త్యాగం సమర్పించవలెను. ఇలాగే మరో సందర్భంన ఇట్లు ఉపదేశించెను. మీ ప్రాణాలు, మీ మిత్రులు, మీ తోటలు, మీ వ్యాపార సంస్థలు, అల్లాహ్, అతని ప్రవక్త కంటే ప్రేమ గలవైనచో దూరంగా ఉండుము. అల్లాహ్ తమ నిర్ణయమును బహిర్గత మొనర్చు వరకు నిరీక్షించుము. ఇలాగే మరో చోట ఇట్లు బోధించెను.

وَيُطْعِمُوْنَ الطَّعَامَ عَلٰى حُبِّهٖ مِسْكِيْنًا وَّيَتِيْمًا وَّاَسِيْرًا

اِنَّمَا نُطْعِمُكُمْ لِوَجْهِ اللّٰهِ لَا نُرِيْدُ مِنْكُمْ جَزَآءً وَّلَا شُكُوْرًا

*(అద్దహ్ర్:76/9,10)* అనగా వారు అతని (అల్లాహ్) ప్రేమ కొరకు బీద వారికి, అనాథలకు, బందీలకు భోజనము చేయింతురు. ఇట్లనుచుందురు. ఓ మానవులారా! మేము కేవలము అల్లాహ్ ప్రీతి కొరకు మాత్రమే మీకు భోజనం చేయిస్తున్నాము. మీ నుండి మేము ఏదేని ప్రతిఫలము గాని, కృతజ్ఞతగాని కోరము.

సారాంశమేమనగా తమ మాటలు, చేతలతో దేవుని పట్ల ప్రేమ చూపుము, అందరికంటే ఎక్కువ దేవుణ్ణి ప్రేమించుమనే సూక్తులతో పవిత్ర ఖుర్ఆన్ నిండి ఉన్నది. ఈ ప్రశ్న రెండవ భాగం ఇట్లు గలదు. దేవుడు కూడ మానవుణ్ణి ప్రేమిస్తాడని పవిత్ర ఖుర్ఆన్‌లో ఎక్కడ వ్రాసి ఉన్నది?

దీనికి సమాధానంగా పవిత్ర ఖుర్ఆన్ ఇటువంటి సూక్తులతో నిండి ఉన్న దని గుర్తుంచుకోండి. ఉదా॥ తన యందు భక్తి వున్న వారిని మాత్రమే అల్లాహ్ ప్రేమించును. (6✶) సత్కర్మలు చేయువారిని అల్లాహ్ ప్రేమించును, అల్లాహ్ శాంతచిత్తులను ప్రేమించును. అవిశ్వాసం, దుష్టత్వం, హింసను ప్రేమిస్తున్న వ్యక్తిని కూడ దేవుడు ప్రేమిస్తాడని పవిత్ర ఖుర్ఆన్‌లో ఎక్కడా వ్రాసి లేదు. ఇచట అతడు (అల్లాహ్ తఆలా) ఉపకారం అనే పదాన్ని ఉపయోగించాడు. ఉదా॥ అతడొక సందర్భంన ఇట్లు బోధించెను.

وَمَآ اَرۡسَلۡنٰكَ اِلَّا رَحۡمَةً لِّلۡعٰلَمِيۡنَ

*(అల్ అన్బియా:21/108)* అనగా మేము నిన్ను ప్రపంచము కొరకు కేవలము దయాసాగరునిగా చేసి పంపి వున్నాము. ఈ ప్రపంచీకులలో అవిశ్వాసులు, విశ్వాసరహితులు, అవిధేయులు, నేరస్తులు కూడ పరిగణింపబడిరి. వారి కొరకు కరుణ ద్వారమును ఈ విధంగా తెరిచెను. వారు పవిత్ర ఖుర్ఆన్ మార్గదర్శకాలను అనుసరించి మోక్షం పొందగలరు. దుష్టుల పాపములకు బదులుగా దేవుడు తన కుమారుణ్ణి శిలువపై చంపి వారి శాపమును తన ప్రియమైన కుమారునిపై వేశాడని, ఈ విధంగా దేవుని ప్రేమ మానవుల పట్ల పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడలేదనే విషయంను కూడ నేను అంగీకరిస్తున్నాను. దేవుని కుమారునిపై శాపం అనగా స్వయంగా దేవునిపైనే శాపమగును. ఎందుకనగా తండ్రి, కుమారుడు వేర్వేరు కాదు. శాపం మరియు దేవుడు ఒక చోట ఉండుట అసాధ్యం. సత్యవంతుణ్ణి చంపి దుష్టుణ్ణి ప్రేమించి దేవుడు ప్రపంచం లోని దుష్టులను ఎలా ప్రేమించాడని కూడ మీరు ఆలోసించండి. ఇటువంటి ప్రవర్తనను ఏ సత్యమూర్తి ఆచరించలేదు.

(6✶) విడిపోవడంతో బాధ, దుఃఖం కలుగు విధంగా దేవుని ప్రేమ మానవుని ప్రేమ వలె కాదు. దేవుని ప్రేమ భావమేమనగా సత్కర్మలను ఆచరించువారి పట్ల అతడు ఒక ప్రేమికుని వలె వ్యవహరిస్తాడు. సమాప్తం.

ఈ ప్రశ్న మూడవ భాగమేమనగా మానవుడు మానవుణ్ణి ప్రేమించాలని పవిత్ర ఖుర్ఆన్‌లో ఎక్కడ వ్రాసి ఉంది. దీనికి సమాధానం ఇట్లు గలదు. పవిత్ర ఖుర్ఆన్ ముహబ్బత్ (ప్రేమ) అనే పదం బదులుగా 'రహెం' అనగా కరుణ, సానుభూతి అనే పదంను ఉపయోగించెను. ఎందుకనగా ప్రేమ శిఖర స్థాయి ఆరాధనను ఆశించును. అందుకే ప్రేమ అను పదం స్వచ్ఛమైన రీతిలో దేవునికే ప్రత్యేకం.(7✶) మానవజాతి కొరకు దైవ శాసనం (పవిత్ర ఖుర్ఆన్) లో ప్రేమ బదులు రహెమ్, ఇహ్సాన్ అనగా కరున, ఉపకారం అనే పదాలు ఉపయోగించ బడెను. ఎందుకనగా సంపూర్ణ ప్రేమ ఆరాధనను ఆశించగా సంపూర్ణ కరుణ సానుభూతిని ఆశించును. ఈ వ్యత్యాసంను ఇతర జాతులు అర్థం చేసుకోలేదు. దేవుని హక్కు ఇతరులకు సమర్పించారు. ఇటువంటి అన్యారాధనతో కూడిన పదం యేసు క్రీస్తు నోట వెలువడినట్లు నేను నమ్మలేను. తర్వాతి కాలంలో ఈ అసహ్య పదాలు ఇంజీల్ పుస్తకాలు (క్రొత్త నిబంధన)లో చేర్చినట్లు నేను భావిస్తున్నాను. ఇలా అనవసరంగా యేసు క్రీస్తు నిందకు గురైనారు. సారాంశమేమనగా దేవుని శాసనంలో మానవజాతి కొరకు రహెమ్ అనగా కరుణ అనే పదం వచ్చినది. ఉదా॥ ఇట్లు ఉపదేశించెను.

وَتَوَاصَوْا بِالْحَقِّ

*(అల్ అస్ర్: 103/4)* అనగా సత్య నియమములందు స్థిర పడుటకు పరస్పరము ఒకరికొకరు హెచ్చరించు కొందురు.

وَتَوَاصَوْا بِالْمَرْحَمَةِ

*(అల్ బలద్: 90/18)* అనగా ఒకరికొకరు కరుణించుటకు ఉపదేశింతురు.

(7✶) ముహబ్బత్ అనగా ప్రేమ అనే పదం ఎక్కడైనా మానవుల కొరకు వచ్చినను దానితో నిజమైన ప్రేమ భావించకూడదు. ఎందుకనగా ఇస్లామీ బోధన ప్రకారం నిజమైన ప్రేమ దేవునికే ప్రత్యేకం. ఇతర ప్రేమలు నిజమైనవి కాక అవాస్తవమైనవి. సమాప్తం.

ఇలాగే మరో చోట ఇట్లు ఉపదేశించెను.

اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآئِ ذِى الْقُرْبٰى

*(అన్నహ్ల్:16/91)* అనగా అల్లాహ్ న్యాయము, మేలు, (బంధువులు కాని వారికి కూడ) బంధువుల వలె (ఎరుగుటకు ఆ విధముగనే సహాయము) చేయుటకు నిశ్చయముగా ఆజ్ఞాపించును.

మొత్తం మానవజాతితో ఉపకారంను మించి పుణ్యం చేయు బోధన ఇవ్వబడెను. దీని కంటే గొప్ప బోధన ప్రపంచంలో ఉన్నదా అని ఇప్పుడు గమనించవలెను. ఇంతేకాక اِيْتَآئِ ذِى الْقُرْبٰى అనగా బంధువుల వలె సహజ ఉత్తేజంతో వ్యవహరించాలని కూడ బోధించెను. ఎందుకనగా ఉపకారం చేసే వ్యక్తి ఉపకారం చేస్తున్నప్పుడు పుణ్యం చేస్తాడు కాని ప్రతిఫలితం, బదులును ఆశిస్తాడు. అందుకే అతడు ఎప్పుడో ఒకసారి ఉపకార తిరస్కృతిని, కృతఘ్నుని పట్ల అసంతృప్తికి గురి కావచ్చును. మరొక్కసారి ఉద్రేకానికి లోనై తన ఉపకారం గుర్తు చేయించ వచ్చును. కాని పవిత్ర ఖుర్ఆన్ సహజ ఉత్తేజంతో పుణ్యం చేయుటను బంధువులతో పుణ్యం చేయుటతో పోల్చెను. వాస్తవానికి ఇది అత్యుత్తమ పుణ్యం. దీనిని మించిన మరొక పుణ్య దశ లేదు. యదార్థముగా తల్లి బిడ్డతో చేసే పుణ్యం ఆమె కరుణ, ఒక సహజ ఉత్తేజం అనబడును. ఎందుకంటే పసివానితో ఎలాంటి కృతజ్ఞత ఆశించే అవకాశం లేనే లేదు.

మానవజాతి హక్కులకు ఈ మూడు దశలు గలవు. వీటిని పవిత్ర ఖుర్ఆన్ ప్రస్తావించెను. మనం తౌరాత్, ఇంజీల్‌లను చూసినచో ఈ రెండు పుస్తకాలు ఇటువంటి హక్కులను ప్రస్తావించలేదని మనం విశ్వాస పూర్వకంగా చెప్పవలసి వస్తుంది. కావున మనం ఈ రెండు పుస్తకాల నుండి మూడవ దశను ఎలా ఆశించగలం. వాటిలో మొదటి, రెండవ దశ కూడ సంపూర్ణ రీతిలో ప్రస్తావించబడలేదు. తౌరాత్ యూదల కొరకు మాత్రమే అవతరించెను. ఇలాగే ఇస్రాయీల్ సంతతి తెగల కొరకు

మాత్రమే హజ్రత్ యేసు క్రీస్తు అవతరింపబడిరి. కావున వారికి ఇతరులతో ఎలాంటి సంబంధం, ఉద్దేశం ఎట్లుండును. అందుకే ఇతరుల గురించి న్యాయం లేదా ఉపకార మార్గదర్శకాలు ప్రస్తావించబడలేదు. కావున ఆదేశాలన్నియు ఇస్రాయీల్ సంతతి వరకే పరిమితమై ఉన్నాయి. పరిమితం కాని యెడల రోధిస్తు మనవి చేసిన ఒక మహిళ పిలుపును యేసు క్రీస్తు విన్నను ఆమె వినయపూర్వక విన్నపం అందినను యేసు క్రీస్తు ఆమెను కరుణించకుండా నేను కేవలం ఇస్రాయీల్ సంతతి కొరకు పంపబడ్డానని ఎందుకు అన్నారు. ఇస్రాయీల్ సంతతికి చెందని వారి కొరకు స్వయంగా యేసు క్రీస్తు కరుణ, సానుభూతితో కాడిన ఎలాంటి ఆదర్శం చూపలేదు. కావున యేసు క్రీస్తు బోధనలో ఇతర జాతుల కొరకు కరుణతో కూడిన ఆదేశమున్నదని ఎందుకు ఆశించవలెను. నేను ఇతర జాతుల కొరకు పంపబడలేదని యేసు క్రీస్తు స్పష్టంగా తెలిపెను. యేసు క్రీస్తు బోధనలో ఇతర జాతులను కరుణించాలని పలు ఆదేశాలు ఉన్నట్లు మనం ఎందుకు ఆశించగలం? ఆశించలేము. యేసు క్రీస్తు బోధన యూదులను ఉద్దేశించి మాత్రమే ఉన్నది. ఇతర జాతులకు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చుటకు తనకు అధికారం లేదని యేసు క్రీస్తు స్వయంగా భావిస్తుండిరి. కావున అందరినుద్దేశించి వారెలా బోధించగలరు. నా బోధన, సానుభూతి యూదుల వరకు మాత్రమే పరిమితమనే యేసు క్రీస్తు వాక్యంనకు విరుద్ధంగా ఇంజీల్‌లో మరో వాక్యమున్నను అది నిస్సందేహంగా అదనపు వాక్యమనబడును. ఎందుకనగా వైరుధ్యం సమంజసం కాదు.

ఇదే విధంగా తౌరాత్ (పాత నిబంధన) కేవలం యూదులను ఉద్దేశించినది. కావున తౌరాత్ బోధనాధికారమంతా యూదుల వరకే పరిమితం. కనుక ప్రజలందరి కొరకు న్యాయం, ఉపకారం, సానుభూతిగా చట్టం రూపంలో ప్రపంచానికి అవతరించింది పవిత్ర ఖుర్ఆన్ మాత్రమే. అల్లాహ్ తఆలా ఇట్లు ఉపదేశించెను.

قُلْ يَآيُّهَا النَّاسُ اِنِّيْ رَسُوْلُ اللّٰهِ اِلَيْكُمْ جَمِيْعًا

*(అల్ ఆరాఫ్: 7/159)* అనగా "ఓ జనులారా! భూమ్యాకాశముల రాజ్యము గల అల్లాహ్ ప్రవక్తగా నేను మీరందరి వద్దకు వచ్చితిని.

وَمَآ اَرْسَلْنٰكَ اِلَّا رَحْمَةً لِّلْعٰلَمِيْنَ

*(అల్ అన్బియా: 21/108)* అనగా మేము నిన్ను ప్రపంచము కొరకు కేవలము దయాసాగరునిగా చేసి పంపివున్నాము.

**నాలుగవ ప్రశ్న(4):** యేసు క్రీస్తు తన గురించి ఇట్లు వ్యాఖ్యానించెను. "శ్రమించి భారము మోస్తున్న ఓ సమస్త ప్రజలారా! నా వద్దకు రండి! నేను మీకు విశ్రాంతినిత్తును." (మత్తయి: 11/28) ఇంకా ఇట్లనిరి. "నేను వెలుగును." (యోహాను: 8/12) మరల ఇట్లనిరి. "నేను మార్గమును, నేను సత్యంను, జీవంను." (యోహాను: 14/6) ఇస్లాం వ్యవస్థాపకులు ఇటువంటి వాక్యాలను లేదా వీటిని పోల్చిన వాక్యాలను ఎక్కడైనా తమ గురించి ప్రస్తావించారా?

**సమాధానం:** పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు స్పష్టం చేయబడెను.

قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِيْ يُحْبِبْكُمُ اللّٰهُ

*(ఆలె ఇమ్రాన్: 3/32)* అనగా "మీకు అల్లాహ్ పట్ల ప్రేమ వున్నచో నన్ను అనుసరింపుము. అప్పుడు అల్లాహ్ మిమ్ములను ప్రేమించును. మీరు చేసిన దోషములను క్షమించును." నన్ను అనుసరించిన మానవుడు దేవుని ప్రియునిగా మారుననే ఈ వాగ్దానం క్రితం ప్రస్తావించిన యేసు క్రీస్తు వాక్యాల కంటే గొప్పవి. మానవుడు దేవుని ప్రియుడు కావడంను మించిన ఈ స్థాయి కంటే గొప్పది మరొకటి లేదు. ఎవరి మార్గంను అనుసరించి మానవుడు దేవుని ప్రియుడు కాగలడో తనను తాను వెలుగు అని చెప్పుకొనుటకు అతణ్ణి మించి ఎవరికి హక్కు గలదు. అందుకే అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరు 'వెలుగు' అని పెట్టెను. అతడిట్లు ఉపదేశించెను.

قَدْ جَآءَكُمْ مِّنَ اللّٰهِ نُوْرٌ

*(అల్ మాయిదహ్:5/16)* అనగా మీ కొరకు అల్లాహ్ నుండి ఒక వెలుగు అవతరించివున్నది. "శ్రమించి భారము మోస్తున్న ఓ సమస్త ప్రజలారా! నా వద్దకు రండి! నేను మీకు విశ్రాంతినిత్తును." అను వాక్యం ఎంతో వృథాగా కనిపిస్తుంది. విశ్రాంతి అనగా ప్రాపంచిక విశ్రాంతి, స్వతంత్రత అయినచో ఈ వాక్యం నిస్సందేహంగా సరియైనదే. ఎందుకనగా ఒక వ్యక్తి ఇస్లాం స్వీకరించినప్పుడు ప్రతి రోజు ఐదు పూటల నమాజ్ చదవ వలసి ఉంటుంది. వేకువజామున సూర్యోదయం కంటే ముందే ఉదయం నమాజ్ కొరకు నిద్ర లేవ వలసి ఉంటుంది. చలికాలంలో నీళ్లు ఎంత చల్లగా ఉన్నను చలి నీళ్లతో వుజూ చేసుకోవలసి ఉంటుంది. ఇలాగే ఐదు పూటలు సామూహికంగా నమాజ్ సలుపుటకు మస్జిద్‌నకు పరుగెత్త వలసి ఉంటుంది. ఒక పూట రాత్రి మిగిలి ఉండగానే తియ్యని నిద్రను త్యాగం చేస్తూ లేచి తహజ్జుద్ నమాజ్ సలుప వలసి ఉంటుంది. పర స్త్రీలను చూడకుండా తమను తాము రక్షించుకోవలసి ఉంటుంది. ఇంకా మద్యం, ప్రతి రకమైన మత్తు పదార్థం నుండి తాము దూరముండ వలసి వస్తుంది. దేవుని శిక్షతో భయపడుతు ప్రజా హక్కులను సంరక్షించ వలసి ఉంటుంది. ప్రతి సంవత్సరం వరుసగా ఇరవై తొమ్మిది లేదా ముప్పై రోజులు అల్లాహ్ తఆలా ఆదేశం మేరకు ఉపవాస వ్రతం పాటించవలసి ఉంటుంది. ఇలాగే సమస్త ధన, శారీరక, ప్రాణ ప్రార్థనలను సలుప వలసి ఉంటుంది. కాని ఒక దురదృష్టవంతుడు ముస్లింగా ఉండి క్రైస్తవునిగా మారినచో తక్షణమే ఈ భారం మొత్తం తన తల నుండి దింపి వేస్తాడు. నిద్రించుట, భుజించుట, మద్యం సేవించుట, తన శరీరంనకు విశ్రాంతి అందించుట వారి దిన చర్య అగుతుంది. ఒక్కసారిగా కఠిన పనుల నుండి విముక్తి పొందుతాడు. పశువుల వలె తినడం, త్రాగడం, అపవిత్ర ఐశ్వర్యం తప్ప మరో పని అతనికి ఉండదు. పైన పేర్కొనబడిన యేసు క్రీస్తు

వాక్యం అనగా 'నేను మీకు విశ్రాంతినిత్తును' భావం ఇదే అయినచో ఈ తాత్కాలిక జీవితం, స్వల్ప జీవితంలో తమ స్వతంత్రత వలన క్రైస్తవులకు ప్రపంచంలో సాటిలేని చాలా విశ్రాంతి లభిస్తుందని మేము అంగీకరిస్తున్నాం. వారు ఈగ వలె ప్రతి వస్తువుపై కూర్చోవచ్చును. వరహం (పంది) వలె ప్రతి వస్తువును భుజించవచ్చును. హిందువులు ఆవును తినరు, ముస్లింలు పందిని భుజించరు. కాని వీరు నిస్సందేహంగా ఈ రెండింటిని భుజిస్తారు. "عیسائی باش ہرچہ خواہی بکن۔" అను సామెత నిజమే. అనగా నువ్వు క్రైస్తవునివి అయినచో నీ ఇష్టానుసారం వ్యవహరించు కోవచ్చును. పంది నిషేధం గురించి తౌరాత్‌లో చాలా గట్టి ఆదేశాలుండెను. తుదకు దానిని ముట్టు కొనుట కూడ నిషేధించబడెను. దాని నిషేధం శాశ్వతమైనదని స్పష్టంగా వ్రాసి ఉండెను. కాని ప్రవక్తలందరి దృష్టిలో ద్వేషించబడ్డ ఆ పందిని కూడ వీరు వదిలి పెట్టలేదు. యేసు క్రీస్తు తాగుబోతు అంటే మేము నమ్మినాము. కాని అతడెప్పుడైనా పందిని కూడ భుజించినాడా? అతడొక సామెతలో ఇట్లు ఉపదేశించెను. "మీరు తమ వజ్రాలను పందుల ముందట విసిరి వేయకండి." వజ్రాలు అనగా పవిత్ర వాక్యాలైనచో పందులనగా దుష్ట ప్రజలని భావించవలెను. ఈ సామెతలో పంది అవిత్రమని యేసు క్రీస్తు స్పష్టంగా సాక్ష్యమిస్తున్నాడు. ఎందుకనగా ఉదాహరణ మరియు ఎవరి గురించి ఉదాహరణ ఇవ్వబడెనో ఇద్దరిలో పోలిక ముఖ్యం.

సారాంశమేమనగా వీరికి లభించిన క్రైస్తవుల సుఖం, స్వతంత్రత, విచ్చలవిడి జీవితమే. కాని దేవునితో కలిసినప్పుడే ఆధ్యాత్మిక సుఖం లభిస్తుంది. దీని గురించి అనగా ఇది జాతికి ఏమాత్రం లభించలేదని దైవ సాక్ష్యంగా నేను తెలుపుతున్నాను. వారి కండ్లపై తెర పడి, వారి మనసులు మరణించి అంధకారంలో పడి ఉన్నాయి. వీరు నిజమైన దేవుని గురించి పూర్తిగా నిర్లక్ష్యంగా ఉన్నారు. శాశ్వత ఉనికికి పోటీగా ఇసుమంత ప్రాముఖ్యత లేని ఒక బలహీన మానవుణ్ణి వీరు అధర్మంగా దేవునిగా

సృష్టించారు. వీరిలో శుభాలు లేవు, వీరి హృదయంలో జ్యోతి లేదు. నిజమైన దేవునితో వీరికి ప్రేమ లేదు. ఇంతేకాదు ఆ నిజమైన దేవుని జ్ఞానం కూడ వీరికి లేదు. విశ్వాస సంకేతాలు ఉన్న వ్యక్తి వారిలో ఏ ఒక్కడు కూడ లేనే లేడు. విశ్వాసం నిజంగానే శుభప్రదమైనచో నిస్సందేహంగా దాని సంకేతాలు కూడ ఉండవలెను. కాన్ని ఎక్కడున్నాయి. యేసు క్రీస్తు ప్రస్తావించిన సంకేతాలు కలిగి ఉన్నవాడెవడున్నాడు? కావున ఇంజీల్ అయినా అసత్యమైనదై ఉండవలెను లేదా క్రైస్తవులైనా అసత్యులై ఉండవలెను. పవిత్ర ఖుర్‌ఆన్ ప్రస్తావించిన విశ్వాస సంకేతాలు ప్రతి యుగంలో లభిస్తాయి. విశ్వాసునికి సువార్తవాణి అందుతుందని పవిత్ర ఖుర్‌ఆన్ తెలుపుతుంది. విశ్వాసుడు దేవుని పిలుపును వింటాడు. విశ్వాసుని దుఆలు (ప్రార్థనలు) అందరికంటే ఎక్కువ ఆమోదించ బడతాయి. విశ్వాసునికి పరోక్ష వార్తలు అందించబడతాయి. ఆకాశ సహాయ సహాకారాలు విశ్వాసునికి లభిస్తాయి. గత యుగాలలో ఈ సంకేతాలు లభించినట్లే ఈ యుగంలో కూడ ఇప్పటికి ఇవి లభిస్తాయి. పవిత్ర ఖుర్‌ఆన్ దేవుని శాసనమని, పవిత్ర ఖుర్‌ఆన్ వాగ్దానాలు దేవుని వాగ్దానాలని దీనితో రుజువగుతుంది. ఓ క్రైస్తవులారా! నిలబడండి! మీలో ఏమైనా శక్తి ఉన్నచో నాతో పోటీకి దిగండి. నేను అసత్యుడనైనచో నిశ్చయంగా నా తల నరికి వేయండి. లేనిచో మీరు దేవుని శిక్షకు అర్హులౌతారు. నరకాగ్నిని మీరు అనుసరిస్తున్నారు.

సన్మార్గంను అనుసరించిన వానికి శాంతి కలుగుగాక!

రచయిత

మీర్జా గులాం అహ్మద్

ఖాదియాన్, జిల్లా గుర్దాస్‌పూర్

దివి: 22 జూన్ 1897

★★★

# Sirajuddin Isai Ke
# Char Sawalon Ka Jawab

(In Telugu)

by

Hazrat Mirza Ghulam Ahmad Qadiani[as]

The Promised Messiah & Mahdi